


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 44 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | ఆదివారం 16 ఫిబ్రవరి 2025 | వెల : 2-00


# పేదల కోసం ఒకరోజు

- అదేరోజు పింఛన్ల పంపిణీ చేస్తున్నాం
- నెలలో మూడో శనివారం స్వచ్ఛాంధ్రకు
- ఆ రోజు శుభ్రత కోసమే కేటాయింపు
- స్వచ్ఛాంధ్ర అందరి బాధ్యత కావాలి
- 85 లక్షల టన్నుల చెత్త వదిలిపోయిన వైసీపీ
- కందుకూరు స్వచ్ఛాంధ్ర సభలో చంద్రబాబు




**స్వర్ణసాగరం కందుకూరు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్షణం ప్రజాహితం కోసం, పేదల కోసం పరితపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అందుకే నెలలో రెండు రోజులు ప్రత్యేకంగా కేటాయించామనీ, ఒకటవ తేదీ పేదలకు పింఛన్ల పంపిణీ, ప్రతి నెల మూడో శనివారం 'స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర' సాధన దిశగా పారిశుధ్య కార్యక్రమాలు చేపడతామని సీఎం వివరించారు. పింఛన్ల పంపిణీ బాధ్యత అధికార యంత్రాంగం చూసుకుంటే, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో మాత్రం రాష్ట్రంలోని ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని చంద్రబాబు కోరారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. దూబగుంట గ్రామంలో స్వచ్ఛాంధ్రపై ప్రజలకు అవగాహన కార్యక్రమంతోపాటు చెత్తను ప్రాసెస్ చేసే (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్) ప్లాంట్‌ను ప్రారంభించారు.అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. – మిగతా3లో

## న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట



### 15 మంది మృతి..

**స్వర్ణసాగరం న్యూఢిల్లీ,**

ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో దాదాపు 15మంది చనిపోయారు. పది మందికిపైగా గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు చిన్నారులున్నారని ఢిల్లీలోని ఎల్ఎన్‌జేపీ ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. మహాకుంభమేళాకు వెళ్లే భక్తుల కోసం రైల్వేశాఖ న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. – మిగతా3లో

## సమాజ సేవకు అంకితం కావాలి



- మనుషులు లేకున్నా వారి ఆశయాలు కొనసాగాలి
- ఎన్టీఆర్ ట్రస్ట్, బసవతారకం ఆస్పత్రి శాశ్వతం
- యుఫోరియా మ్యూజికల్ నైట్‌లో సీఎం చంద్రబాబు
- నా వంతుగా రూ. 50 లక్షల విరాళం ఇస్తున్నా: పవన్
- ప్రజలకు అండగా ఎన్టీఆర్ ట్రస్ట్: మంత్రి లోకేశ్
- అమరావతిలో తలసీమియా సెంటర్: బాలకృష్ణ
- అందరూ రక్తదానం చేయాలి: నారా భువనేశ్వరి

## అధికారంలో ఉన్నప్పుడు రెచ్చిపోయారు



- వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టుపై తొలిసారి స్పందించిన మంత్రి లోకేశ్..
- దళితుడ్ని కిడ్నాప్ చేసినందుకు వంశీని అరెస్ట్ చేశారు
- వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయి
- తప్పు చేసిన వైసీపీ నేతలు శిక్షలు తప్పించుకోలేరు
- గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారు

**స్వర్ణసాగరం కృష్ణా జిల్లా:**

కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టుపై ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు రెచ్చిపోయారని లోకేశ్ మండిపడ్డారు. ఇష్టమ్నొచ్చినట్లు వ్యవహరించి ప్రజలు, ప్రతిపక్ష నేతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ధ్వజమెత్తారు. విశాఖ పర్యటన ముగించుకుని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న లోకేశ్ మీడియాతో మాట్లాడారు. 2019 –2024 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి పాలన జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని - మిగతా3లో



### ఏఐపై వట్టి మాటలు కాదు, గట్టి చేతలు కావాలి

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను భారత్ అందిపుచ్చుకోవడం లేదు
- వట్టి మాటలతో ప్రయోజనం ఉండదు
- "డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశాయి
- బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్స్ జత చేయడంలో యుద్ధభూమితో కమ్యూనికేట్ అవుతున్నాయి
- డ్రోన్లు కేవలం సాంకేతికత మాత్రమే కాదు
- బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

## గిరిజన చట్టాలను కాపాడతాం

- గిరిజనులకు రాజకీయ అవకాశాలు ఇచ్చింది టీడీపీనే
- గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం
- సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం



**స్వర్ణసాగరం అమరావతి**

సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీ సంత్ సేవాలాల్ - మిగతా3లో



### ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందా

- జైశంకర్ సమాధానం ఏమిటంటే
- భారత్‌లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది
- ప్రజాస్వామ్య దిశపై తాము ఆశాభావంతో జీవిస్తున్నాం
- గత ఏడాది సార్వత్రిక ఎన్నికలు కూడా భారత్‌లో జరిగాయి
- "మేము చక్కటి జీవినం సాగిస్తున్నాం
- ఓటింగ్ చక్కగా జరుగుతోంది
- ప్రజాస్వామ్యంపై మేము ఆశావాద దిశగా పురోగమిస్తున్నాం

## పవన్ కళ్యాణ్ షష్ట షణ్ముఖ యాత్ర పూర్తి

- షష్ట షణ్ముఖ ఆలయ యాత్ర పూర్తి చేసుకున్న పవన్ కళ్యాణ్
- దక్షిణ భారతదేశంలో పవన్ కళ్యాణ్ ఆధ్యాత్మిక పర్యటన
- 6 సుప్రసిద్ధ ఆలయాల సందర్శన
- తిరుత్తణి ఆలయ సందర్శనతో పూర్తయిన పవన్ యాత్ర



**స్వర్ణసాగరం అమరావతి:**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దక్షిణ భారతదేశ ఆధ్యాత్మిక పర్యటన ముగిసింది. తమిళనాడులోని తిరుత్తణి క్షేత్ర సందర్శనతో పవన్ కళ్యాణ్ చేపట్టిన షష్ట షణ్ముఖ యాత్ర ముగిసింది. ఈ ఉదయం మధురై జిల్లాలో అళగర్ కొండల్లో కొలువైన అరుల్మిగు సోలైమలై మురుగన్ ఆలయాన్ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దక్షిణ భారత ఆలయాల సందర్శనలో భాగంగా శనివారం ఉదయం తమిళనాడు రాష్ట్రం పాలముదిరచోలైలోని సోలమలై మురుగన్ - మిగతా3లో

## ముగింపు దశకు మహా కుంభమేళా



- యోగి ఆదిత్యనాథ్‌కు అఖిలేశ్ యాదవ్ కీలక సూచన
- కుంభమేళాకు తరలి వస్తున్న భక్తకోటి
- కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలన్న అఖిలేశ్ యాదవ్
- గతంలో మహా కుంభమేళా 75 రోజులు ఉండేదన్న మాజీ ముఖ్యమంత్రి

# రెండు రోజుల తర్వాత ఢిల్లీ సీఎం నిర్ణయం

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తరువాత భారతీయ జనతా పార్టీ (బిజేపీ) అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో కమలం పార్టీ నాయకులు తొందరపాటు పనికి రాదని భావిస్తున్నారు. ఇందుకు గత అనుభవాలతో పాటు ప్రస్తుత సామాజిక పరిస్థితులు కారణాలను వారు పరిగణిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ కొన్ని సర్‌ప్రైజ్‌లను ప్రకటించనున్నట్లు సంకేతాలు వస్తున్నాయి.ఢిల్లీకి 1991లో పాక్షిక రాష్ట్ర హోదా లభించింది. 1993 సంవత్సరంలో ఢిల్లీలో తొలిసారి పూర్తి స్థాయి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. అయితే.. ఆ అయిదేళ్ల కాలంలో రాజకీయ ఒత్తిళ్లు, పరిస్థితులు, ప్రజల అసంతృప్తి కారణంగా ముగ్గురు ముఖ్యమంత్రులు.. మదన్ లాల్ ఖురానా, షాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ లను మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత బీజేపీ అధికారం కోల్పోయి.. మళ్లీ ఇన్నేళ్లు ఎన్నికల్లో విజయం కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. ఇప్పుడు, సుదీర్ఘ కాలం తర్వాత దక్కిన అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవడమే లక్ష్యంగా బీజేపీ పెట్టుకుంది.




సిఎం ఎంపిక విషయంలో బిజేపీ అధిష్ఠానం అనూహ్య నిర్ణయాలు ఇటీవల గెలిచిన రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థుల ఎంపిక విషయంలో బీజేపీ తీసుకున్న నిర్ణయాలు రాజకీయ వర్గాల అంచనాలను కూడా మించిపోయాయి. మధ్యప్రదేశ్‌కు మోహన్ యాదవ్, రాజస్థాన్‌కు భజన్ లాల్ శర్మ, ఛత్తీస్‌గఢ్‌కు విష్ణుదేవ్ సాయ్‌లను ఎంపిక చేయడం ఇందుకు నిదర్శనం. ఇందులో, రాజస్థాన్ విషయంలో తొలిసారిగా ఎమ్మెల్యేగా నెగ్గిన భజన్ లాల్‌కు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ విషయంలో కూడా ఇలాంటి సర్‌ప్రైజ్ నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.ఢిల్లీ కోసం ఇద్దరు డిప్యూటీ ముఖ్యమంత్రుల ఫార్ములాను బీజేపీ అనుసరిస్తోంది. బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఇదే పద్ధతిని అవలంభిస్తోంది. అలాగే, ఢిల్లీని బీజేపీ మినీ ఇండియాగా భావిస్తోంది. బీజేపీ విజయంలో సిక్కులు, పూర్వాంచలీ, పంజాబీలు, ఉత్తరాఖండీ, వైశ్యాస్, జాట్ వంటి అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం వహించారని పార్టీ నాయకులు భావిస్తున్నారు. కాబట్టి, డిప్యూటీ ముఖ్యమంత్రుల ఎంపికలో కూడా సామాజిక సమీకరణను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని బీజేపీ భావిస్తోంది.

**సిఎం రేసులో ఉన్నది వీరే..**

ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ పేరు ఈ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షులు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయలతో పాటు సీనియర్ నేతలు పవన్ శర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, అశిష్ సూద్, మహిళా నేతలు శిఖా రాయ్, రేఖా గుప్తా పేర్లు కూడా ప్రస్తావనలో ఉన్నాయి. ఇక, కొత్తగా ఎమ్మెల్యేలుగా నెగ్గిన కర్నైల్ సింగ్, రాజ్‌కుమార్ భాటియా పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయని పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. అలాగే.. హ్యాట్రిక్ ఎంపీ మనోజ్ కుమార్ తివారీ (సింగర్), కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా పేర్లను కూడా బిజేపీ పెద్దలు పరిశీలిస్తున్నట్లు సమాచారం.ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో బీజేపీ జాతీయ నాయకత్వం ఇప్పటికే ఢిల్లీ బీజేపీ వర్గాలతో సంప్రదింపులు జరుపుతోంది. ముఖ్యమంత్రి రేసుతో పాటు కేబినెట్ కోసం పలువురి పేర్లతో కూడిన జాబితాను పరిశీలిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీది అవినీతి ప్రభుత్వంగా పేర్కొంటూ బీజేపీ ప్రచారం చేస్తూ కేజ్రీవాల్ బృందాన్ని గద్దె దించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికలో కుల సమీకరణతో పాటు 'క్లీన్ ఇమేజ్'ను కూడా పరిగణనలోకి తీసుకుంటోందని సమాచారం. బీజేపీ అగ్రనేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన నుంచి రాగానే బీజేపీ అగ్రనేతలతో సమావేశమై ఈ అంశంపై చర్చించనున్నారు. అలాగే సోమవారం లేదా మంగళవారం బీజేపీ సమావేశం జరగనుంది. ఆ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి ఎంపికపై స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ నెల 19 లేదా 20వ తేదీన ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నట్లు సమాచారం.

# ఏఐపై వట్టి మాటలు కాదు, గట్టి చేతలు కావాలి

**న్యూఢిల్లీ:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను భారత్ అందిపుచ్చుకోవడం లేదని, వట్టి మాటలతో ప్రయోజనం ఉండదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. డ్రోన్లు, ఏఐ వంటి కొత్త సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు మనకు బలమైన పునాది కావాలని సూచించారు. డ్రోన్ సాంకేతికతను వివరిస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఒక వీడియోను ఆయన పోస్ట్ చేశారు.



"డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశాయి. బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్స్ జత చేయడంలో యుద్ధభూమితో కమ్యూనికేట్ అవుతున్నాయి. డ్రోన్లు కేవలం సాంకేతికత మాత్రమే కాదు.. బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు. దీనిని గ్రహించడంలో ప్రధానమంత్రి మోదీ విఫలమయ్యారు. ఏఐపై ఆయన ప్రసంగాలకే పరిమితమవుతుంటే మన పోటీ దేశాలు మాత్రం కొత్త సాంకేతికతను సృష్టించి రాటుదేలుతున్నాయి. కొత్త సాంకేతికను అందిపుచ్చుకునేందుకు మనకు బలమైన పునాది కావాలి. వట్టి మాటలు కాదు" అని రాహుల్ అన్నారు. దేశంలో ప్రతిభ కలిగిన ఇంజనీరింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో మనం విఫలమవుతున్నామని రాహుల్ అన్నారు. ఈ దిశగా ఒక స్పష్టమైన వ్యూహం అవసరమని, యువతకు ఉద్యోగాలు ఇవ్వడం, దేశాన్ని ముందుకు నడిపేందుకు దృఢమైన పారిశ్రామిక నైపుణ్యం అవసరమని సూచించారు. రాహుల్ గాంధీ ఇటీవల లోక్‌సభ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా కూడా ఉత్పత్తి రంగంలో భారత్ నిలదొక్కుకోలేకపోయిందని అన్నారు. అందువల్లే చైనా ఇక్కడ మకాం వేసిందని అన్నారు. ఇప్పటికైనా తయారీ రంగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సి ఉందని సూచించారు. 'మేక్ ఇన్ ఇండియా' ఐడియా మంచిదే అయినా దాని ఫలితం కళ్లముందే ఉందన్నారు. 2014లో జీడీపీలో 15.3 శాతంగా ఉన్న మ్యాన్యుఫ్యాక్చరింగ్.. ఇవాళ 12.6 శాతంగా ఉందని, గత 60 ఏళ్లలో ఇది అత్యంత కనిష్టమని చెప్పారు. ప్రధానమంత్రిని తాను తప్పుపట్టడం లేదని, ఆయన ప్రయత్నించడం లేదని కూడా చెప్పనని, ఆయన ప్రయత్నించినా విఫలమయ్యారని చెప్పగలనని అన్నారు. "మొబిలిటీలో మార్పులకు నాలుగు టెక్నాలజీలు ప్రధానం. ఎలక్ట్రిక్ మోటార్స్, బ్యాటరీస్, ఆప్టిక్స్, వాటన్నింటికంటే టాప్‌లో ఏఐ ఉంటాయన్నారు. ఏఐ గురించి మాట్లాడేటప్పుడు అది సొంత ఏఐ కాకపోతే దానికి అర్థం లేదు. ఎందుకంటే అది డాటాపై ఆపరేట్ అవుతుంది. ఇవాళ మనం డాటాను చూస్తే, ప్రొడక్షన్ సిస్టమ్ నుంచి వచ్చే ప్రతి సింగిల్ డాటా చైనాదే" అని రాహుల్ అన్నారు.

# 'ఇంకా కోట్ల మంది వస్తున్నారు..
# మహా కుంభమేళాను పొడిగించండి'

ప్రపంచంలోనే అత్యంత భారీ ఆధ్యాత్మిక సమ్మేళనం మరో 11 రోజుల్లో ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాను ఇప్పటిదాకా(శుక్రవారం సాయంత్రానికే) 50 కోట్ల మంది హాజరైనట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించుకుంది. ఇది అమెరికా, రష్యా లాంటి అగ్రరాజ్యాల జనాభా కంటే అధికం. అయితే.. మహా కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు ఇంకా కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ వైపు అడుగులేస్తున్నారు. ఈ క్రమంలో కుంభ మేళాను పొడిగించాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో మహా కుంభమేళా, కుంభమేళాల రద్దీ దృష్ట్యా 75 రోజులపాటు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి!. కానీ, ఇప్పుడు నిర్వహిస్తున్న మహా కుంభమేళాతక్కువ రోజులు నిర్వహిస్తున్నారని అఖిలేష్ అంటున్నారు. మహా కుంభమేళా కోసం ఎంతో మంది ఆశగా ప్రయాగ్‌రాజ్ వైపు వస్తున్నారు. ఈ క్రమంలో వాళ్లను నిరాశపర్చడం సరికాదు. కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా అని అన్నారాయన. ఇదిలా ఉంటే.. ఈసారి మహా కుంభమేళాలో తొక్కిసలాట విషాదం నెలకొంది. జనవరి చివరి వారంలో మౌనీ అమావాస్య సందర్భంగా భక్తులు ప్రయాగ్‌రాజ్ ఘాట్‌ల వద్ద ఎగబడడంతో బారికేడ్లు విరిగిపడ్డాయి. దీంతో తోక్కిసలాట జరగ్గా ముప్పై మంది మరణించారు. అయితే.. మృతుల సంఖ్యను యూపీ ప్రభుత్వం దాస్తోందని అఖిలేష్ ఆరోపించారు. అంతేకాదు.. నిర్వహణ విషయంలో యోగి సర్కార్ విఫలైమందని, భారత సైన్యానికి కుంభమేళా బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు కూడా. మహా కుంభమేళా కోసం క్యూ కడుతున్న భక్తుల సంఖ్య తగ్గడం లేదు. రైళ్లు, బస్సులు నిండిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. కిందటి వారం ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ప్రయాగ్ రాజ్ రూట్‌లో నెలకొనడం చూశాం. ఇంకోవైపు.. జనాల తాకిడితో ప్రయాగ్‌రాజ్ సంగమ రైల్వే స్టేషన్‌ను తాత్కాలికంగా మూసేశారు. ఇదిలా ఉంటే.. జనవరి 13వ తేదీన పౌష పూర్ణిమతో మహా కుంభమేళా ఆరంభమైంది. కుంభమేళా అయినా, మహా కుంభమేళా అయినా గ్రహాల స్థితిగతులు.. శాస్త్రాలను.. తదితరాలను అనుసరించి 45 రోజులపాటు కొనసాగుతాయి. ఈ ఏడాది మహా కుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగియనుంది.



## భారత్‌కు మరో వలసదారుల విమానం..
## ఏయే రాష్ట్రాల వారు ఉన్నారంటే..

అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ప్రెసిడెంట్‌గా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజు నుంచి ఆయన చాలా విషయాల్లో అగ్రెసివ్‌గా ముందుకెళు న్నారు. ముఖ్యంగా అక్రమ వలసదారులపై ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. సంకెళ్లు వేసి మరీ వాళ్లను స్వదేశానికి పంపిస్తున్నారాయన. వలసల విషయంలో మిత్రదేశం భారత్‌తోనూ ఆయన ఇదే పంథాను కొనసాగిస్తున్నారు. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న 104 మందిని రీసెంట్‌గా సైనిక విమానంలో ఇండియాకు పంపారు. రెండో విడతగా ఇవాళ మరో 119 మంది ఇక్కడికి రానున్నారు. అమెరికా నుంచి వస్తున్న సీ-17 మిలటరీ ఫ్లైట్ శనివారం రాత్రి 10.05 గంటలకు పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ల్యాండ్ అవనుంది. ఇందులో అత్యధికులు పంజాబ్‌కు చెందినవారే కావడం గమనార్హం. 67 మంది పంజాబీలతో పాటు హరియాణాకు చెందిన 33 మంది, గుజరాత్ నుంచి 8 మంది, ఉత్తర్ ప్రదేశ్ నుంచి ముగ్గురు ఉన్నారు. అలాగే మహారాష్ట్ర, రాజస్థాన్‌కు చెందినవారు ఇద్దరు చొప్పున హిమాచల్ ప్రదేశ్, గోవా, జమ్మూ కశ్మీర్‌కు చెందినవారు ఒక్కొక్కరు చొప్పున డిపోర్టేషన్ ఫ్లైట్‌లో ఉన్నారు. మొదట రెండు విమానాల్లో వలసదారులు రానున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడు ఒకటి మాత్రమే వస్తోంది. రెండో దాని గురించి ప్రస్తుతానికి ఏ స్పష్టత లేదు. అక్రమ వలసలపై తగ్గేదే లేదని అంటోంది అమెరికా. ప్రతివారం అక్రమ వలసదారులను వాళ్ల స్వదేశాలకు పంపే ప్రక్రియ కంటిన్యూ అవుతుందని యూఎస్ అధికారులు అంటున్నారు. వీరంతా డంకీ రూట్‌తో పాటు ఇతర మార్గాల ద్వారా అగ్రరాజ్యంలోకి అక్రమంగా ప్రవేశించారని సమాచారం. కాగా, అక్రమ వలసదారుల విమానాలు అమృత్‌సర్‌లోనే ల్యాండ్ అవడంపై వివాదం చెలరేగుతోంది. పంజాబ్ ప్రతిష్ట దిగజార్చేందుకే కేంద్ర సర్కారు ఇలా చేస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ఆరోపించారు. అహ్మదాబాద్‌లో ఎందుకు ల్యాండ్ చేయడం లేదని ప్రశ్నించారు. అయితే ఈ ఆరోపణల్ని బీజేపీ నేతలు కొట్టిపారేస్తున్నారు. యూఎస్ వెనక్కి పంపుతున్న వారంతా భారతీయులేనని.. అమృత్‌సర్‌లో ల్యాండ్ అవడం పెద్ద విషయం కాదని అంటున్నారు. దీన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. అక్రమ మార్గాల్లో వెళ్లడానికి ప్రజలు

## ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందా




**మ్యూనిచ్:** ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని, ప్రజాస్వామ్య దిశపై తాము ఆశాభావంతో జీవిస్తున్నామని చెప్పారు. ప్రజలంతా ఓటింగ్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటు వేసినట్టు తన వేలికి ఉన్న సిరా చుక్కను చూపించారు. గత ఏడాది సార్వత్రిక ఎన్నికలు కూడా భారత్‌లో జరిగాయని చెప్పారు. జర్మనీలోని మ్యూనిచ్‌లో ఫిబ్రవరి 14 నుంచి 16వ తేదీ వరకూ కొనసాగనున్న 61వ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో జైశంకర్ పాల్గొన్నారు. నార్వే ప్రధాన మంత్రి జోనాస్ గహర్ స్టోర్, యూఎస్ సెనెటర్ ఎలిస్స స్లాట్కిన్, వార్సా మేయర్ రఫాల్ ట్రాస్కోవ్స్కి సైతం ప్యానల్ డిస్కషన్‌లో పాల్గొన్నారు. వెస్ట్రన్ డెమోక్రసీపై జైశంకర్ తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మూడింట రెండు వంతుల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 70 కోట్లకు పైగా ప్రజలు ఓటు వేశారని తెలిపారు. ఒకే రోజులో ఓట్లు లెక్కించామని వివరించారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత ఎలాంటి వివాదాలు ఉండవన్నారు. దశాబ్దం క్రితం కంటే 20 శాతం అధికంగా ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారని చెప్పారు. "మేము చక్కటి జీవినం సాగిస్తున్నాం. ఓటింగ్ చక్కగా జరుగుతోంది. ప్రజాస్వామ్యంపై మేము ఆశావాద దిశగా పురోగమిస్తున్నాం. మా వరకూ ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది" అని అన్నారు. ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని యూఎస్ సెనెటర్ అభిప్రాన్ని జైశంకర్ తిప్పికొడుతూ, ప్రజాస్వామ్య భారత్‌లో 800 మిలియన్ల మందికి పోషకారాన్ని అందిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్థవంతంగా పనిచేస్తుండగా, మరి కొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్న విషయాన్ని తాను అంగీకరిస్తానని అన్నారు. అన్ని ప్రాంతాలనూ ఒకే గాటన కట్టరాదని సూచించారు.

## ఇండియా కూటమి కొనసాగాలి
## రాహుల్ గాంధీయే దానికి లీడర్ కావాలి
## సీ-ఓటర్ సర్వేలో వెల్లడి



ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు - ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్- పేరతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం సాధ్యం కాలేదు.

దాదాపు 11 ఏళ్లుగా దేశాన్ని అప్రతిహతంగా పరిపాలిస్తున్న ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు -ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ పేరతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం సాధ్యం కాలేదు. అయితే చెప్పుకోదగిన స్థాయిలో సీట్లను సాధించగలిగాయి. ఇండియా కూటమిలోని వివిధ పార్టీల మధ్య లుకలుకలు నెలకొన్నా.. ఎన్డీయేను నిలువరించడానికి కలిసి కట్టుగా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఇండియాటుడే-సీ ఓటర్ సంయుక్తంగా %--%మూడ్ ఆఫ్ ది నేషన్- సర్వేను నిర్వహించాయి. ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ మధ్యన 1,25, 123 మంది ఓటర్లను ఈ సర్వేలో భాగంగా ప్రశ్నించారు. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 65 శాతం మంది పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిలోనే కొనసాగాలని సూచించారు. 26 శాతం మంది ఆ అలయెన్స్ అనవసరం అని భావించారు. ఇక, ఈ ఇండియా కూటమికి రాహుల్ గాంధీ నాయకత్వం వహించాలని అత్యధికంగా 24 శాతం మంది కోరుతున్నారు. ఇండియా కూటమికి నాయకురాలిగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఉండాలని 14 శాతం మంది పేర్కొన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ (9 శాతం), సమాజ్‌వాదీ పార్ట్ బాస్ అఖిలేష్ యాదవ్ (6 శాతం) ఉన్నారు. అలాగే సర్వే ప్రకారం.. ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 343 సీట్లు (2024 ఎన్నికల్లో 292) వస్తాయని, ఇండియా కూటమికి 188 సీట్లు (2024 ఎన్నికల్లో 232 సీట్లు) వస్తాయని అంచనా వేశారు.

# న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట

-మొదటిపేజీ తరువాయి



దీంతో భక్తులు ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో రైల్వేస్టేషన్‌కు తరలివచ్చారు. దీంతో 14, 16 ప్లాట్ ఫామ్ నెంబర్ల వద్ద తొక్కిసలాట జరిగింది.గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు గాయపడినవారిని వివిధ ఆసుపత్రులకు తరలించాయి. తొక్కిసలాటలో మరణాలపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విచారం వ్యక్తం చేశారు. తొక్కిసలాట ఘటనపై రైల్వేశాఖ దర్యాప్తునకు ఆదేశించింది.

# సమాజ సేవకు అంకితం కావాలి

**-మొదటిపేజీ తరువాయి**

స్వర్ణసాగరం విజయవాడ/అమరావతి

పేదరికం, అసమానతలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు జీవితాంతం సమాజ సేవలో ఉండాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ 28సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తలసీమియా బాధితుల సహాయం కోసం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శనివారం రాత్రి యుఫోరియా సంగీత విభావరి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మంచి సమాజం కోసం ఎన్టీఆర్ నిరంతరం తపించారన్నారు. ఆయన సతీమణి బసవ తారకం క్యాన్సర్‌తో చనిపోయినప్పుడు ఎన్టీఆర్ చాలా బాధపడ్డారన్నారు. ఒక విషాదం ఒక మంచికి విత్తనం వేసిందని, అదే బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి అని వివరించారు. మనుషులు లేకపోయినా వారి ఆశయాలు కొనసాగాలన్నారు. ట్రస్ట్, క్యాన్సర్ ఆసుపత్రి శాశ్వతంగా ఉంటాయని వెల్లడించారు. ఫ్యాక్షన్ రాజకీయాల్లో కార్యకర్తల కుటుంబాలు అనాథలు కాకుండా ఉండేందుకు ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్ఆర్ఐలతో కలిసి నాంది ఫౌండేషన్ ఏర్పాటు చేశామని, అదిప్పుడు దేశంలో పెద్ద ఎన్జీవోగా మారిందన్నారు.

**ట్రస్ట్ ద్వారా ప్రజల గుండెల్లో ఎన్టీఆర్: పవన్**

ఎటువంటి హంగామా లేకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు చేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. విదేశాల నుంచి ప్రముఖ వైద్యులు వచ్చి ఇక్కడ సేవ చేస్తున్నారంటే ట్రస్ట్‌పై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుందన్నారు. ట్రస్ట్ ద్వారా ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. తనవంతుగా ట్రస్ట్‌కు రూ. 50 లక్షల విరాళం ప్రకటించారు.

**నమ్మకమే చిరునామా: లోకేశ్**

చిరునవ్వు, భరోసా, నమ్మకానికి ఎన్టీఆర్ ట్రస్ట్ చిరునామాగా ఉంటుందని మంత్రి లోకేశ్ అన్నారు. విద్య, వైద్యంలోనే కాకుండా ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలకు అండగా ఉందన్నారు. త్వరలో రక్తనిధి కేంద్రాలు, రక్త పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

**అధునాతన సదుపాయాలతో కొత్త వార్డు: బాలకృష్ణ**

బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో అధునాతన సదుపాయాలతో కొత్త వార్డు ప్రారంభించామని ఎమ్మెల్యే బాలకృష్ణ చెప్పారు. హైదరాబాద్‌లో ఎనిమిది పడకలతో తలసీమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన సెంటర్‌ను 25 పడకలకు పెంచుతున్నామని వెల్లడించారు. త్వరలో అమరావతిలో తలసీమియా సెంటర్ నిర్మిస్తామని చెప్పారు.



**ఎన్టీఆర్ ట్రస్టుకు 28 ఏళ్లు**

సమాజ సేవలో 28 ఏళ్లు పూర్తి చేసుకున్న ఎన్టీఆర్ ట్రస్టు సిబ్బందికి, నిర్వాహకులకు, దాతలకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. 'ఆరోగ్య సంరక్షణ, విద్య, విపత్తు నిర్వహణ-సాయం, సాధికారత-జీవనోపాధి రంగాల్లో పేదలకు, ఆపన్నులకు చేయూతనిస్తున్న మీ సేవా స్ఫూర్తి ప్రశంసనీయం. మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తూ... మీ కృషి ఇలానే కొనసాగాలని కోరుకుంటున్నా' అని 'ఎక్స్'లో చంద్రబాబు పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ... 'ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వు. ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు ఆలోచన, భువనేశ్వరి ఆచరణే ఎన్టీఆర్ ట్రస్టు. ఈ ట్రస్టు నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాల్లో మీరు కూడా భాగస్వాములు అవ్వండి' అని ప్రజలకు పిలుపునిచ్చారు.

**బాధితుల కష్టాలు చూసి..- నారా భువనేశ్వరి**

భయంకరమైన తలసీమియా వ్యాధి బాధితుల కష్టాలు చూసి తలసీమియా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. ఒక్కో సెంటర్ ఏర్పాటుకు రూ.40-50 లక్షలు ఖర్చవుతుందన్నారు. దానికి నిధులను సమీకరించడానికి ఈ మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేశామన్నారు. యాంకర్ సుమ, సంగీత దర్శకుడు తమన్ ఏమీ ఆశించకుండా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. అందరూ రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ద్వారా చేసిన సేవలను వివరించారు. తలసీమియా వ్యాధిగ్రస్తుల చికిత్స కోసం అమెరికాలోని అట్లాంటాకు చెందిన సజ్జా సురేష్ రూ.5 లక్షల విరాళాన్ని భువనేశ్వరికి అందజేశారు.

# పేదల కోసం ఒకరోజు

**-మొదటిపేజీ తరువాయి**

**స్వర్ణసాగరం కందుకూరు**

"సమాజంలో వాతావరణం కలుషితం అయ్యింది. ప్రజల ఆలోచనాధోరణి మారితేనే ఈ కలుషితాన్ని తుడిచి పెట్టగలం. స్వచ్ఛమైన ఆలోచనలతోనే స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడుతుంది. పరిసరాల పరిశుభ్రతతోనే స్వర్ణాంధ్ర సాకారం అవుతుంది. పరిశుభ్రతను బాధ్యతగా గుర్తించి ఐటీసీ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయం. పాత పుస్తకాలను రీసైక్లింగ్ చేసి కొత్త పుస్తకాలుగా ఆ సంస్థ తయారు చేస్తోంది. పాత పుస్తకాలను వారికి ఇవ్వడం ద్వారా ప్రజలకు సంపద వస్తోంది. అలాగే పేపర్ తయారీ కోసం వృక్షాల నరికివేత చాలా వరకు తగ్గుతుంది. ఇలా కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పారిశు?ధ్య ఉద్యమాన్ని నినాదంగా తీసుకొని ముందుకురావాలి. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించడంతోపాటు చెత్త ద్వారా సంపద సృష్టించే పద్ధతులను ప్రజలకు తెలియజేయాలి." చంద్రబాబు కోరారు.

**పచ్చదనం 29 శాతమే...**

'గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేసింది. ప్రజలను పీడించి పన్నులు వసూలు చేసింది. చివరికి సేకరించిన చెత్తను కూడా బయటకు తరలించకుండా ఎక్కడిదక్కడ వదిలేసి వెళ్లిపోయింది. నేను ఆ రోజు ఆ ప్రభుత్వాన్ని చెత్త ప్రభుత్వం అని విమర్శించాను. కానీ ఇప్పుడు తెలిసింది.. ఆ చెత్త ప్రభుత్వం 85లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయింది. దానిని శుభ్రం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ సిబ్బంది రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. అక్టోబరు 2వ తేదీన గాంధీ జయంతి నాటికి రాష్ట్రంలో చెత్త నిల్వలు కనిపించకుండా చేయాలని మున్సిపల్ శాఖను ఆదేశించాను. రాష్ట్రంలో కందుకూరులో 25 టన్నుల సామర్థ్యం కలిగిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ (ఎంఆర్ఎఫ)ను ప్రారంభించాం. ఇలాంటివి రాష్ట్రమంతా ఏర్పాటు చేయనున్నా"మని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 29 శాతం పచ్చదనం (గ్రీనరీ) ఉందని, దానిని 50 శాతానికి పెంచగలిగితే స్వచ్ఛమైన గాలి మన సొంతం అవుతుందని,




ఇందుకోసం ప్రతి ఒక్కరు మొక్కల పెంపకాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని చంద్రబాబు కోరారు. డ్వాక్రా సంఘాలు స్థాపించినప్పుడు అందరూ ఎగతాళి చేశారనీ, ఈ రోజు డ్వాక్రాలు ఆర్థిక శక్తిగా ఎదిగారన్నారు. తెలుగు యువత ప్రపంచాన్ని శాసించే స్థాయికి తీసుకెళ్లే వరకు, రాష్ట్రంలో పేదరికం లేని సమాజం ఏర్పడే వరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సీఎం అన్నారు. సమస్యలపై ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీ పరిష్కారం అయ్యేలా యంత్రాంగాన్ని నడిపిస్తున్నామని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం ఒక్క అభివృద్ధి పనీ చేయకపోగా రూ.10లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టేసి పోయిందని, అప్పులోళ్లను చూసి భయపడే పరిస్థితి తీసుకొచ్చిందని సీఎం మండిపడ్డారు. "అప్పులు ఉన్నా సరే సంపద సృష్టిస్తాం. అప్పు చెల్లిస్తూనే అభివృద్ధి, సంక్షేమాలను కొనసాగిస్తా"మన్నారు.గత ఐదేళ్లపాటు గుంతలు పడిన రోడ్లపై తట్టెడు మన్ను వేసిన పాపాన పోలేదనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రూ.1,600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రోడ్లకు మరమ్మతులు చేశామని వివరించారు. ఈ సభలో మంత్రులు పొంగూరు నారాయణ, బాల వీరాంజనేయస్వామి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, కలెక్టర్ ఆనంద్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆ మహిళా పోలీసులను ఏం చేద్దాం?

- నియామకం స్త్రీ, శిశు సంక్షేమ సేవలకు
- పని చేస్తున్నది యూనిఫాం విధుల్లో
- నాడు జగన్ నిర్ణయాల ఫలితమిది
- హోం, శిశు సంక్షేమ శాఖ మంత్రుల చర్చలు
- శిశు సంక్షేమ శాఖ పరిధిలోకి తేవాలని
- అనిత, సంధ్యారాణి యోచన

**స్వర్ణసాగరం అమరావతి**

గత ప్రభుత్వ హయాంలో వారిని సచివాలయాల పరిధిలో శిశు సంక్షేమ విధుల కోసం తీసుకున్నారు. కానీ, ఆ తర్వాత యూనిఫాం ఇచ్చి పోలీసు డ్యూటీ చేయమన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఎటాచ్ చేసి ప్రమాదకర పనులూ చేయించారు. తమ నియామకానికీ, చేస్తున్న విధులకూ పొంతన లేకపోవడంతో వారిలో కొందరు కోర్టులను ఆశ్రయించారు. కోర్టులో ఈ విషయం నలుగుతుండగానే రాష్ట్రంలో ప్రభుత్వం మారి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు వారి సేవలను ఎలా వినియోగించుకోవాలనేది పెద్ద ప్రశ్నగా ముందు నిలిచింది. నాడు జగన్ ప్రభుత్వం నిర్వాకంతో బాధలు పడుతున్న సచివాలయాల మహిళా పోలీసుల దుస్థితి ఇదీ! వీరి సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించింది. వీరి సేవల వినియోగం విషయమై శనివారం హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఇరు శాఖల అధికారులు చర్చించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోకి వారిని తీసుకురావాలని యోచించారు. చివరకు, దీనిపై మరోసారి కలిసి మాట్లాడదామని, ఆ తర్వాత సీఎం చంద్రబాబు సమక్షంలో నిర్ణయం తీసుకుందామని ఇరువురు మంత్రులు భావించారు.



**జాబ్ కార్డు ఎలా ఉండాలి?**

ఒకవేళ మహిళా పోలీసులను మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయిస్తే, వారి సేవలను వినియోగించుకోవడంపై ఆ శాఖ ప్రాథమికంగా కసరత్తు చేసింది. కొన్ని విభాగాలను, సేవలను గుర్తించింది. అవి..

**వన్ స్టాఫ్ సెంటర్లు:** రాష్ట్రంలో 29 వన్ స్టాఫ్ సెంటర్లు ఉన్నాయి. ఈ సెంటర్ల సంరక్షణ విధులు ఇచ్చే అవకాశం ఉంది.

**మహిళా,శిశు గృహాలు, శక్తి సదన్లు:** మహిళా హాస్టళ్లు, శిశు గృహాలు, శక్తి సదన్లలో వీరి సేవలను వినియోగించుకునే వీలుంది.

# అన్న కూతురునే తల్లిని చేసిన మృగాడి అరెస్టు

**స్వర్ణసాగరం పెందుర్తి**

వరసకు అన్నయ్య కూతురు అయిన యువతిని తల్లిని చేసిన మృగాడిని ఎట్టకేలకు శనివారం విజయవాడలో పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు దర్యాప్తు అధికారి వెస్ట్ ఏసీపీ ఫృథ్వీరాజ్ ఆదేశాల మేరకు సీఐ కేవీ సతీశ్‌కమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధి గోశాల సమీపంలోని ప్రహ్లాదపురానికి చెందిన ఓ బాలికకు తల్లి చిన్నతనంలోనే మృతి చెందడంతో తండ్రి వేరే వివాహం చేసుకోవడంతో ఆమె అమ్మమ్మ సంరక్షణలో ఉంది. కాగా 2012లో బాలిక అమ్మమ్మ మృతి చెందడంతో పిన్ని, చిన్నాన్నల వద్ద ఉండేది. కొంతకాలం బాగానే ఉన్నా ఆ తర్వాత బాలికకు యుక్తవయసు వచ్చాక ఆమె ఆస్తిని దక్కించుకోవాలని చిన్నాన్న కుట్రపన్నాడు. మాయమాటలు చెప్పి ఆమె వద్దనున్న రూ.13 లక్షలు తీసుకుని చినముషిడివాడలో స్థలం కొనుగోలు చేశాడని సీఐ తెలిపారు. ఆ స్థలం వివాదాస్పదం కావడంతో చిన్నాన్నను ఆమె నిలదీసింది. దీంతో 2013లో ఇంట్లో ఆమె పిన్ని లేని సమయంలో బలవంతంగా అనుభవించడంతో పాటు ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. 2015లో తమ దగ్గరి బంధువైన యువకుడితో ఆ యువతినిచ్చి వివాహం జరిపాడు. భర్తతో శ్రీకాకుళం కాపురానికి వెళ్లిన ఐదు నెలలనే వారి మ?ధ్య విభేదాలు రావడంతో ఆమెను తిరిగి ప్రహ్లాదపురానికి తీసుకువచ్చాడు. అనంతరం ఆమెపై చిన్నాన్న లైగింక దాడికి పాల్పడడంతో గర్భవతి అయింది. ఈ విషయం బయటకు పొక్కితే తమ పరువు పోతుందని ఆమెను 2016లో మలేషియా పంపాడు. డెలివరీ సమయానికి విజయవాడ తీసుకువచ్చి ఓ ఆస్పత్రిలో చేర్చాడు. ఆస్పత్రి రిజిస్టర్‌లో బిడ్డ తండ్రిగా చిన్నాన్నే సంతకం చేశాడని సీఐ పేర్కొన్నారు. కాగా తనను స్థలం పేరిట మోసం చేసి రూ.13 లక్షల నగదుతో పాటు 30 తులాల బంగారాన్ని కాజేయడంతో పాటు తల్లిని చేశాడంటూ చిన్నాన్నపై ఆమె 2023లో పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటినుంచి పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు అరెస్టు చేయకుండా నిందితుడు ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా ఆ అప్పీల్‌ను న్యాయస్థానం డిస్మిస్ చేసింది. దీంతో నిందితున్ని విజయవాడలో అరెస్టు చేసినట్టు సీఐ సతీశ్‌కుమార్ తెలిపారు. వెస్ట్ ఏసీపీ పృథ్వీరాజ్ తగిన ఆధారాలతో నిందితుడిని కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించారు.

## అధికారంలో ఉన్నప్పుడు రెచ్చిపోయారు

**-మొదటిపేజీ తరువాయి**

మంత్రి లోకేశ్ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రతిపక్ష నేతలు, ప్రజా నాయకులు వెళితే వారిని ఇబ్బందులకు గురి చేసి వేధించారని ఆగ్రహించారు.

అప్పటి ప్రతిపక్ష నేతైన చంద్రబాబు నాయుడిని సైతం బయటకు రానివ్వకుండా ఇంటి గేట్లను తాళ్లతో కట్టారని ఆరోపించారు. ప్రెస్ మీట్ పెట్టి వైసీపీ ప్రభుత్వాన్ని, జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తే కేసులు పెట్టారని మండిపడ్డారు. జగన్ సర్కార్‌లో మంగళగిరి, గన్నవరం టీడీపీ కార్యాలయాలపై దాడులు చేశారని ఆగ్రహించారు. ఓ ఎస్సీ వ్యక్తిని కిడ్నాప్ చేసి కేసు విత్ డ్రా చేయించిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే వంశీ అని లోకేశ్ మండిపడ్డారు. కిడ్నాప్ కేసు.. వల్లభనేని వంశీని జైలుకు పంపిందని చెప్పుకొచ్చారు. అన్ని విషయాలూ త్వరలో బయటకు వస్తాయని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు, టీడీపీ కార్యకర్తలను వైసీపీ నేతలు, అధికారులు ఇబ్బంది పెట్టారని, వాళ్లపైనా న్యాయపరమైన చర్యలు ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని యువగళం సందర్భంగా 90 బహిరంగ సభల్లో రెడ్ బుక్ గురించి చెప్పినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు.

కాగా, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో డీటీపీ ఆపరేషన్ సత్యవర్ధన్.. పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసును వెనక్కి తీసుకోవాలని వైసీపీ నేత వల్లభనేని వంశీ అతని అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేశారని ఆరోపణలు వచ్చాయి. కిడ్నాప్ ఘటనపై కేసు నమోదు చేసిన విజయవాడ పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వల్లభనేని వంశీ, ఎలినేని రామకృష్ణ, లక్ష్మీపతి, వంశీబాబు, గంటా వీర్రాజును అరెస్టు కాగా.. వీరంతా ప్రస్తుతం రిమాండ్ ఖైదీలుగా జిల్లా జైలులో ఉన్నారు. మరోవైపు ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో 12 మంది కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

లోకేశ్ ను కలిసిన వెటర్నరీ విద్యార్థులు

కాగా, వెటర్నరీ విద్యార్థులు ఇవాళ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. వారి సమస్యలను లోకేశ్ సానుకూల ధోరణితో విన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ వెటర్నరీ విద్యార్థులు స్టయిఫండ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు సమానంగా స్టయిఫండ్ ఇవ్వాలని కోరారు. వెటర్నరీ విద్యార్థుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని లోకేశ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## పవన్ కళ్యాణ్ షష్ట షణ్ముఖ యాత్ర పూర్తి



**-మొదటిపేజీ తరువాయి**

ఆలయంను దర్శించుకున్నారు. కుమారుడు అకీరానందన్ తో కలిసి ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న స్కంద షష్టి కవచం, తిరుప్పుకల్ పారాయణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ వెంట అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యుడు శ్రీ ఆనంద్ సాయి ఉన్నారు.

**తిరుత్తణి దర్శనంతో యాత్ర పూర్తి**

మురుగన్ దర్శనం అనంతరం పవన్ కళ్యాణ్ ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. షష్ట షణ్ముఖ యాత్రలో భాగంగా ఇప్పటివరకు అయిదు సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయాల దర్శనం పూర్తయిందని, తిరుత్తణిలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి క్షేత్ర సందర్శనతో షణ్ముఖ యాత్ర పూర్తవుతుందని చెప్పారు.

**పారిశుద్ధ్య కార్మికులతో కాసేపు...**

మురుగన్ దర్శనం అనంతరం బయలుదేరిన పవన్ కళ్యాణ్ ఆలయ పారిశుద్ధ్య కార్మికులను చూసి తన కాన్వాయ్ ను ఆపి వారితో కాసేపు ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో సెల్ఫీలు దిగి ఆర్థిక సాయం అందించారు. అంతకుముందు తమిళనాడు పర్యటనలో మధుర మీనాక్షి అమ్మవారిని, సోమసుందరేశ్వరుడిని దర్శించుకుని చీరసారెలు, ఫల పుష్పాలు సమర్పించారు. సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా దక్షిణ భారత దేశంలోని ఆలయాల సందర్శన చేపట్టిక పవన్ కల్యాణ్ కేరళలోని ఆలయాలను సందర్శన అనంతరం తమిళనాడులోని ఆలయాలను పవన్ సందర్శించారు. తమిళనాడులోని పళని మురుగన్ ఆలయాన్ని, తిరుప్పరకుంద్రంలో ఉన్న శ్రీ మురుగన్ స్వామి ఆలయాన్ని, వేద పాఠశాలను సందర్శించారు. తమిళనాడులోని తంజావూరు, కుంభకోణం, తిరుచ్చెందూర్ ఆలయాలను సందర్శించారు.

## గిరిజన చట్టాలను కాపాడతాం



**-మొదటిపేజీ తరువాయి**

మహారాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్. 300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించాలని ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్ముని కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహానుభావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు. సేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. బంజారాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## దైవ దర్శనానికి వెళ్లి వస్తూ...

# మృత్యు ఒడికి చేరిన దంపతులు..

- ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు
- సాఫ్ట్ వేర్ దంపతులు దుర్మరణం.....



పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 15.

దైవ దర్శనానికి వెళ్లి వస్తూ... రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్ వేర్ దంపతులు ఇద్దరు మృతి ఒడికి చేరిన ఘటన శనివారం పెళ్ళకూరు మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల సమాచారం మేరకు వివరాలు. హైదరాబాద్ లోని ఆంజనేయ నగర్ ప్రాంతానికి చెందిన మాధవ కృష్ణ (48), సరిత సుమంగళి (43) అనే దంపతులిద్దరూ అదే పట్టణంలోని ఓ ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు. మూడు రోజుల కిందట దైవదర్శనం కోసం హైదరాబాదు నుండి కారులో బయలుదేరారు. శుక్రవారం అరుణాచలంలో గిరి ప్రదర్శన పూర్తి చేసుకున్నారు. అదే రోజు రాత్రి తిరుమలకు చేరుకున్నారు. శనివారం తెల్లవారుజామున తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు తిరుమల నుండి బయలుదేరి హైదరాబాదుకు కారులో వెళుతుండగా మార్గం మధ్యలో దొడ్లవారిమిట్ట గ్రామం వద్ద రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న లారీని వెనుక వైపు ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం సగానికి లారీ కిందకు దూసుకెళ్లి ఇరుక్కుపోయింది. ఈ ఘటనలో దంపతులిద్దరూ అక్కడకక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, ఎస్సై నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. స్థానికుల సహాయంతో లారీ కింద ఇరుక్కుపోయిన కారును అతి కష్టం మీద వెనుకకు లాగారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**మమ్మీ, డాడీ త్వరగా వచ్చేయండి.....**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాధవ కృష్ణ, సరిత సుమంగళి దంపతులకు నిశాంత్ అనే కుమారుడు 9వ తరగతి చదువుతున్నాడు. ఎక్కడికి వెళ్లాలన్నా తల్లిదండ్రులతో పాటు కలిసి వెళ్లే నిశాంత్ ఈసారి దైవ దర్శనం దూర దర్శన్ ప్రాంతం కావడంతో ఇంటివద్దె ఆగిపోయాడు. ప్రమాదానికి గంట ముందే తల్లిదండ్రులకు ఫోన్ చేసి మమ్మీ డాడీ మిమ్మల్ని చూసి మూడు రోజులైంది... త్వరగా వచ్చేయండి అంటూ మాట్లాడినట్లు ప్రమాద సమాచారం తెలుసుకున్న కుమారుడు బోరున విలపించాడు. మమ్మీ డాడీ... మీరు లేకపోతే ఇక నాకు దిక్కెవ్వరు అంటూ ఫోన్ లోనే కన్నీటి పర్యంతం అయ్యాడు.

# పాఠశాల ప్లస్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



నాగలాపురం - స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:

ఫిబ్రవరి నెల మూడో శనివారం ప్రభుత్వ పిలుపుమేరకు స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివస్,స్వచ్ఛ తిరుపతి,స్వచ్ఛ నాగలాపురం కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం యొక్క ఆవశ్యకత గురించి పరిశుభ్రత పర్యావరణంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు.అనంతరం ఫ్ల కార్డ్స్ ని చేత పట్టుకుని విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, పాఠశాల పరిసరాలన్నింటిని,తరగతి గదులన్నింటిని పరిశుభ్రంగా ఉంచుకున్నారు.మరుగుదొడ్ల నిర్వహణ గురించి ప్రధానోపాధ్యాయులు కస్తూరయ్య,సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణవేణి,బాలికలు,బాలురును ఉద్దేశించి పరిశుభ్రత దానిపట్ల మనం పెంపొందించుకోవాల్సిన అవగాహన గురించి విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి మొక్కలను కాపాడుకోవడం మన ఇంటి పరిసరాల్లో కూడా పచ్చదనాన్ని పెంపొందించుకోవడం మొదలైనటువంటి అంశాలను విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సునీల్, పచ్చదనం గ్రీన్ కార్ప్ ఉపాధ్యాయులు దీన,ఉపాధ్యాయలు,సిఆర్పి శివయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్వటర్ను ఢీకొని హంద్రీనీవా కాలవలో బోల్తా పడిన లారీ



తవణంపల్లె స్వర్ణసాగరం ఫిబ్రవరి-15

తవణంపల్లి మండలం జొన్నగురకల గ్రామపంచాయతీలో ఈరోజు ఉదయం జరిగిన ప్రమాదంలో ఒక లారీ అదుపుతప్పి కల్వర్టర్ నీ ఢీకొని హంద్రీనీవా కాలవలో బోల్తా పడడం జరిగింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కి క్లీనర్ కి గాయాలయ్యాయి. అందిన సమాచారం మేరకు మైసూర్ నుంచి అల్లం లోడుతో వస్తున్న లారీ గూగుల్ మ్యాప్ సహాయంతో బంగారుపాళ్యం దగ్గర అరగొండ రోడ్డుకు మళ్లించడం జరిగింది. అదే దారిలో జొన్న గురకలకు రాగానే పొగ మంచు కారణంగా దారి కనిపించక డ్రైవర్ లారీ తో కల్వటర్ని ఢీకొని హంద్రీనీవా కాల్వలో పడిపోవడం జరిగింది. గూగుల్ మాప్ సహాయంతో లారీ నడపడంతోనే ఈ ప్రమాదం జరిగిందని డ్రైవర్ తెలిపాడు.

# పరమేశ్వరుని సేవలో టీవీ షో రూముల సోనీ విజన్ అధినేత ఉష



స్వర్ణ సాగరం ఏర్పేడు :-

భారతదేశం లోనే ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం గుడిమల్లం శ్రీ పరుశురామేశ్వర స్వామి వారి దర్శనమునకు ప్రముఖ టీవీ షో రూముల సోనీ విజన్ అధినేత,పి. భాస్కర్ మూర్తి వారి సతీమణి, ఉష ఈరోజు ఉదయం స్వామివారిని దర్శించుకొని దేవాలయం సందర్శించి స్వామి వారి యొక్క విశిష్టత తెలుసుకొని ఆలయమునకు 55బీ ఇంచుల టీవీ, దేవస్థానానికి అతి త్వరలో పంపగలమని తెలిపి ఉన్నారు. కావున పత్రిక సోదరులందరూ సదరు విషయమును తమ తమ పత్రికలు ముద్రించి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయసకాలు అందించి పరమ శివయ్యఆశీస్సులతో ఆరోగ్యంగా, సంతోషముతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సదరు కార్యక్రమమునందు ఆలయ మాజీ చైర్మన్ బత్తలగిరి నాయుడు, గ్రామస్తులు , పూజారులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 15

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను సేవాలాల్ మండల అధ్యక్షుడు భూక్యా బాలు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డోర్నకల్ పట్టణం లో ఉన్న శివాలయంలోనీ సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూల మాలలు వేసి పూజారి వంకుడోత్ సీతారాం, బోగ్ బండోరా పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుమేర్ జైన్, లకావత్ రత్నం నాయక్ , సేవాలాల్ మండలం ఉపాధ్యక్షుడు భూక్య బాబు రావు నాయక్ భూక్య శ్రీను (హన్య ),వేంకన్న, యూవరాజ్, తదితరులు పాల్గొన్నారు

# అథ్లెటిక్స్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన సెయింట్ అగ్నెస్ విద్యార్థులు!!

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 15



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ స్థానిక సెయింట్ అగ్నెస్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు మాలోత్ రతన్ సింగ్, మరియు వాంకుడోత్ సింధు,జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో తమ సత్తాను చాటారు. మాలోత్ రతన్ సింగ్ 100 మీటర్ల పరుగు పందెం మరియు లాంగ్ జంపులో, మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.అలాగే సింధు 100 మీటర్ల పరుగు పందెం మరియు 600 మీటర్ల పరుగు పందెంలో, ప్రథమ స్థానాన్ని సాధించింది. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు పాల్గొంటారని అ పాఠశాల కరస్పాండెంట్ ఆంథోనీ తెలిపారు. తమ పాఠశాల విద్యార్థుల విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ హెలెన్ రాణి, సంతోషాన్ని వ్యక్తం చేశారు.అలాగే వీరు రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

# యస్ ఓ యస్ కుటుంబ బలోపేత కార్యక్రమం ద్వారా పల్లం, అక్కుర్తి ఉన్నత పాఠశాలలకు క్రీడా సామగ్రి పంపిణీ

స్వర్ణ సాగరం ఏర్పేడు :-



ఏర్పేడు మండలంలో ఎస్ఓఎస్ బాలల కుటుంబ బలోపేత కార్యక్రమం (ఎఫ్ ఎస్ పి),ద్వారా పల్లం మరియు అక్కుర్తి ఉన్నత పాఠశాలలకు ఒక్కొక్క పాఠశాలకు సుమారు 10500/- రూపాయల విలువైన క్రీడా సామగ్రి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పల్లం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు టి. ఆనంద్,పాఠశాల బోధన సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, అక్కుర్తి హై స్కూల్ నుంచి ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య , శారీరక విద్య ఉపాధ్యాయులు గోపీ, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు.ఎస్ఓఎస్ తరపున, ఎఫ్ఎస్పీ లొకేషన్ ఇన్‌ఛార్జ్ వి. సత్యనారాయన సహ ఉద్యోగి టి.మునిరత్నం పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో క్రీడా ఆసక్తిని పెంపొందించడం, వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. పాఠశాల యాజమాన్యాలు ఎస్ఓఎస్ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# అభివృద్ధిలో ఆదర్శవంతం చేస్తా..



రేషన్ సమస్యలు పరిష్కారం..

పాటూరు నీటిసంఘాల ఉపాధ్యక్షులు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి

కోవూరు, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 15:

గత తెలుగుదేశం పాలనలో గంగవరం రామచంద్రాపురం కాలనీలో శాశ్వితమైన అభివృద్ధి పనులు చేయడం జరిగిందని గత వైఎస్సార్సీపీ పాలనలో ఆగిపోయిన అభివృద్ధిని తిరిగి పట్టాలెక్కిస్తానని పాటూరు నీటిసంఘాల ఉపాధ్యక్షులు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి తెలిపారు. కోవూరు మండలంలోని గంగవరం రామచంద్రాపురం కాలనీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని గిరిజనకాలనీలో శ్రీ పోలేరమ్మతల్లి చెట్టు వద్ద ప్లాట్ఫాం, అరుంధతీయ వాడలో శ్రీ మాతా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ముందు ప్లాట్ఫాం వేయించడం జరిగిందన్నారు. ఆగిపోయిన సిమెంటురోడ్లు కాలనీలో ఎన్నో వేయించడం జరిగిందన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి పంచాయతీ బోర్లు వేయించామన్నారు. గ్రామంలో రేషనుకాణ సమస్యను పరిష్కరించానన్నారు. ఎంతో మందికి 35 కిలోల బియ్యం వచ్చేలా చేశానన్నారు. ప్రజలకోసం మరెన్నో అభివృద్ధిపనులు చేయడం జరుగుతుందన్నారు. సమస్యలుంటే తెలియజేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలు చేసిన మంచిని గుర్తుపెట్టుకోవాలన్నారు. కాలనీలో ప్రస్తుతం వీధికుక్కలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ ప్రజలు తెలియజేశారు.

# బాధ్యతగా పరిశుభ్రత పాటిద్దాం..

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 15.



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిశుభ్రత పాటించాలని ఎంపీడీఓ ప్రమీల రాణి సూచించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ నిర్వహించాలన్న ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామ సచివాలయాల వద్ద అధికారులు, గ్రామ సచివాలయ ఉద్యోగులందరూ సంయుక్తంగా భారీ ర్యాలీలు, మానవహారాలు నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. గ్రామాలన్నీ స్వచ్ఛంగా మారినప్పుడే రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్రగా మారుతుందన్నారు. అనంతరం పారిశుధ్య నిర్వహణలో లోపాలు తలెత్తకుండా పల్లెలను పరిశుభ్రతకు నెలవుగా మారుస్తామని ప్రతిజ్ఞలు చేశారు. అంటువ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలు అధ్వానంగా ఉన్నచోట స్థానికులతో కలిసి అధికారులందరూ చీపుర్లను చేతబట్టి పారిశుధ్య చర్యలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మధుమోహన్, శ్రీహరి సర్పంచ్ చిత్ర స్థానిక నాయకులు లింగం నాయుడు, హరి నాయుడు,తాళ్ల యుగంధర్ గౌడ్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ, ప్రజలు సహకరించాలి. ఈడీఎం ప్రశాంత్.



స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 15

కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడీఎం ప్రశాంత్ అన్నారు. ఈఎస్డి కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ సేవ మరియు మీ సేవ కేంద్రాల పనితీరును పరిశీలించడానికి శనివారం ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, టీజీటీఎస్ డి ఎం రఘుపతి మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రం వద్ద గల ప్రభుత్వ ఈసేవ సెంటర్ ను, బయ్యారం మండలంలోని మీ సేవా కేంద్రాలను, ఆధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూడదని, మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీ సేవ కేంద్రాల్లో ప్రజలతో కొత్త రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని అందరూ సహకరించాలని కోరారు.

# శికారి కాలనీ నందు కార్డెన్ సెర్చ్ నిర్వహించిన తవణంపల్లె పోలీసులు



**తవణంపల్లె స్వర్ణసాగరం ఫిబ్రవరి-15**

చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఐపీఎస్ ఆదేశాల మేరకు తవణంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల శికారి కాలనీ యందు ఈరోజు ఉదయం తవణంపల్లె పోలీసులు, తవణంపల్లి ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా శికారి కాలనీ యందు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి అనధి కారికంగా ఎటువంటి పత్రాలు లేని ఐదు వాహనాలను గుర్తించడం జరిగింది. ఈ ఐదు వాహనాలను సీజ్ చేసి తవనంపల్లె పోలీస్ స్టేషన్కు తరలించడం అయినది. ఈ కార్యక్రమంలో తవణంపల్లి ఎస్సై చిరంజీవి మరియు తవనంపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అందుడు రవీంద్రసింగ్ హజారే కి చిత్తూరు అమ్మఒడి అండ



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 15**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం

ఇతను గత 20 సం, బొమ్మాయిపల్లి గ్రామంలో గుడిలో పూజారిగా పూజలు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నాడు ఇతను అనారోగ్య కారణంగా, నడవలేని స్థితిలో ఉన్నారు, కంటి చూపు కూడా కోల్పోయాడు, ఇతని పరిస్తితి గమనించిన స్థానికులు బొమ్మాయి పల్లెకు చెందిన శ్రీ ఇండస్ట్రీస్ ఈశ్వర నాయుడు మామిడి తోపులో ఒక చిన్న షెడ్ లో ఉంచి, బొజనం పెడుతున్నారు, అమ్మఒడి సేవలను గురించి తెలుసుకున్న, స్థానికులకు అమ్మఒడి ట్రస్ట్ ఫౌండర్ చెరుకూరి పద్మనాభ నాయుడుకు తెలపగా వెంటనే అమ్మఒడి బృందం, టెస్లా ప్రకాష్, చండీ ప్రభా, హుస్సేన్, జరీనా, మురళి, ఉదయ్, వాసుదేవన్ శ్రీ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ అన్నయ్య, మేనేజర్ కృష్ణ, పాల్గొన్నారు

గుండు గీసి, స్నానం చేసి, డ్రస్ వేసి, చిత్తూరు ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యం అందించి అమ్మఒడికి తీసుకుని వెళతామని,అలాగే తిరుపతి అరవింద్ కంటి హాస్పటల్లో వైద్యం అందిస్తామని నిర్వాహకులు తెలిపారు

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్



**కాణిపాకం దేవస్థానం ఆవరణంలో దేవతా వృక్షాలు నాటి వేత**

**స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భవిష్యత్తు తరాలకు మేలు కలిగే ప్రకృతి పరిరక్షణకు సూచన**

**పూతలపట్టు శాసనసభ్యులు డా. కలికిరి మురళీమోహన్**

**కానిపాకం జనవరి 15 స్వర్ణసాగరం**

కాణిపాకం దేవస్థానం ఆవరణంలో దేవతా వృక్షాలను పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నాటరు. శనివారం దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొని కాణిపాకం దేవస్థానం అవరణంలో దేవతా వృక్షాలను నాటి నీరు పోసారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూపవిత్ర కాణిపాకం దేవస్థాన ప్రాంగణంలో వృక్షాల పెంపకం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించడంతో పాటు, ప్రకృతి రక్షణకు ఎంతో దోహదపడుతుంది అని ఆయన తెలిపారు. హరిత పర్యావరణం కలిగిన ఆలయ ప్రాంగణం భక్తులకు ప్రశాంతతను అందించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు సుస్థిరమైన ప్రకృతి సంకేతంగా నిలుస్తుందన్నారు. స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ సాధనలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ముఖ్యమైనవి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ పరిసరాలను హరితమయంగా మార్చడానికి మొదటి అడుగుగా నిలుస్తుందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం దేవస్థానం ఈవో పెంచల కిషోర్, మరియు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

# "పేడూరు పిఏసిఎస్ "లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**




రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రతి మూడవ శనివారం నిర్వహించాల్సిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం శనివారం మండలంలోని పేడూరు గ్రామంలోసహకార శాఖ అధికారి సూచనల మేరకు పిఎసిఎస్ ప్రాంగ ణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సీఈవో సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# జర్నలిస్టు గోపీనాథ్ రెడ్డికి ఏపీడబ్ల్యూజేఎఫ్ ఘన నివాళి

**తవణంపల్లె స్వర్ణసాగరం ఫిబ్రవరి 15**



అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోపీనాథ్ రెడ్డి కి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్) ఘన నివాళి అర్పించింది. ఈ మేరకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు శనివారం మధ్యాహ్నం తవణంపల్లి మండలం తొడతర గ్రామంలోని గోపీనాథ్ రెడ్డి స్వగృహం కి వెళ్లి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి అశ్రు నివాళి అర్పించారు. ఆ క్రమంలో గోపీనాథ్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. ప్రకాష్ రెడ్డి, షేక్ సలీం ఆయన పత్రికా రంగానికి చేసిన సేవలను స్లాగించారు. విధి నిర్వహణలో గోపీనాథ్ రెడ్డి ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేస్తూ పరిష్కరించడంలో గోపీనాథ్ రెడ్డి పాత్ర ఎనలేనిదని కొనియాడారు. పత్రిక రంగానికి సహచర జర్నలిస్టులకు ఆయన లేనిది తీరనిలోటని పేర్కొన్నారు. అభ్యుదయ భావాలను నింపుకొని నిరంతరం ప్రజా సమస్యలే తన సమస్యగా భావి ంచి పరిష్కరించడంలో గోపీ నాథ్ దిట్ట అని ప్రశంసిం చారు. నేటితరం పాత్రికేయులు కామ్రేడ్ గోపీనాథ్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల సమ స్యలను పరిష్కరించడంలో ప్రత్యేక భూమిక వహించాలని సూచించారు. కుటుంబ స భ్యులకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎల్లవేళలా అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి పి. కృపానంద రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఎస్ జె. దినేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి యాద వేంద్రరెడ్డి, చిత్తూరు నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ.కేశ వులు, బాలసుబ్రమణ్యం, కోశాధికారి ఎం నాగరాజు, సంయుక్త కార్యదర్శి కుబేద్రన్, పుంగనూరు నియోజకవర్గం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు సతీష్ కుమార్, ఇనయతుల్లా, కోశాధికారి భాను ప్రకాష్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్( ఏపీ జేబీఏ) జిల్లా ఉపాధ్యక్షులు టి. కృష్ణమూర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం సర్పంచ్ ఎమ్మెస్ మని






**పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15:**

పరిసరాల పరిశుభ్రత తో ఆరోగ్యమని పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని ఆక నామ్బట్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎంఎస్ మనీ అన్నారు శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆక నామ్బట్ గ్రామపంచాయతీ నందుస్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలోని ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రభుత్వం మంజూరు చేసిన చెత్తకుండీలలో వేయాలన్నారు. పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశార ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమలత. నాయకులు రేవంత్. హరీష్ .చెరువు ప్రెసిడెంట్ కమలాకర్ .చెరువు వైస్ ప్రెసిడెంట్ నిత్యానంద్. సచివాలయ సిబ్బంది సర్వేర్ మహేష్. ఏఎన్ఎం లు లత. అబీ దా. ఎం ఎల్ హెచ్ పి పావని. ఆశా వర్కర్ రీటా. సంఘమిత్ర మేరీ .అంగన్వాడి టీచర్ శాంతి. అంగన్వాడి ఆయా కీర్తి . డీలర్ సరళ .డ్వాక్రా సంఘ లీడర్ నవనీత. గ్రామస్తులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

**చీపుర పట్టి, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కాణిపాకంలో రోడ్లను పరిశుభ్ర పరిచిన ఎమ్మెల్యే**

**స్వచ్ఛత మన సంస్కృతిలో భాగం కావాలి**

**స్వచ్ఛత అంటే ప్రభుత్వం లేదా పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదు, మన అందరి బాధ్యత**

**పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మించవచ్చు**

**స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ దివస్ లక్ష్యం సాధించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి**

**పూతలపట్టు శాసనసభ్యులు డా. కలికిరి మురళీమోహన్**





**ఐరాల, ఫిబ్రవరి 15 స్వర్ణసాగరం**

ఐరాల కాణిపాకం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర %–% స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ప్రసిద్ద పుణ్యక్షేత్రం శ్రీ స్వయంభు వరసిద్ది వినాయక స్వామి వారి క్షేత్రం వద్ద నక్షత్ర వనంలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గోన్నారు. కాణిపాకం మూడు కూడలి వద్ద స్వయంగా చేతితో చీపుర పట్టి, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి రోడ్లను మురళీమోహన్ శు భ్రపరిచారు కాణిపాకం గ్రామస్తులు, యువత, మహిళా సంఘాలు, ప్రభుత్వ అధికారులతో పాటుగా పారిశుద్ధ్య కార్మికులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తాము కూడా కృషి చేస్తామని యువత, మహిళలు, అధికారులు, మరియు గ్రామస్తుల చేత మురళీమోహన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మురళీమో హన్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకునేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంను చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యంగా స్వచ్ఛత మన సం స్కృతిలో భాగం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. పరిశు భ్రత వల్ల ఆరోగ్య సమస్యలు తగ్గిపోతాయని, మన గ్రామా లు, పట్టణాలు శుభ్రంగా ఉంటే, మన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని తెలియజేశారు. అందరూ కలిసికట్టుగా శు భ్రతపై అవగాహన పెంచుకోవాలి అని ప్రజలకు సందేశం ఇచ్చారు. పారిశుద్ధ్య కార్మికుల త్యాగాన్ని గుర్తించాల్సిన అ వసరం ఉందని ఆయన చెప్పారు. వీరంతా మన ఆరోగ్యానికి పునాది వంటి వాం ని, వీరిని గౌరవించటం, వీరి కృషిని గుర్తించటం మన అ ందరి బాధ్యత అని పేర్కొన్నారు. స్వచ్ఛత అంటే ప్రభుత్వం లేదా పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదు, మన అందరి బాధ్యత అని తెలిపారు. పరిశుభ్రతతోనే ఆరో గ్యకరమైన సమాజం నిర్మించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పెంచల కిషోర్,ఐరాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గిరిధర్ బాబు, మాజీ కాణిపాకం దేవస్థానం ఛైర్మెన్ మణినాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, నాయకులు మోహన్ నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఐరాల ఎంపీడీవో ధనలక్ష్మి, విస్తరణ అధికారి కుసుమకుమారి, కాణిపాకం ఎస్ఐ ధరణి ధర, ఆలయ అధికారులు ఈ ఈ వెంకటరమణ, ఏ ఈ ఓ ప్రసాద్ , సూపర్డెంట్ కోదండపాణి, సంబంధిత అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గోన్నారు.

# పూతలపట్టు పీహెచ్ సి లో స్వేచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర

**పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**



మూడవ శనివారం సందర్భంగా ఈరోజు మధ్యాహ్నం పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా పిహెచ్ సి పరిసరాలను, స్టోర్ రూమ్ ను, మీటింగ్ హాల్, ను వరండాలను, బాల్కనీ లను శుభ్రంగా వూడ్చి చెత్త చెదారాన్ని కాల్చి వేయడం జరిగింది. చెట్లకు నీరును పోయడం, కొత్త మొక్కలను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో మూర్తి కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్, సురేఖ ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు

# వినాయక వసతి సముదాయం భవన మును పరిశీలించిన ఈవో పెంచల కిషోర్



**స్వర్ణసాగరం, ఐరాల**

వినాయక సదన్ వసతి సముదాయము భవనమును పరిశీలించిన ఆలయ ఈవో పెంచల కిషోర్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం వినాయక సదన్ వసతి సము దాయం నందు 3,4, భవన నిర్మాణ ములు పూర్తయి నందున భవన నిర్మాణ పనులను, ఫర్నిచర్స్ శాంపుల్స్ ను పరిశీలించిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకటనారాయణ, తదితరులు ఉన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# “సర్వేపల్లి లో చెట్లను పెంచండి”

## రెండేసి చెట్లకు ఇద్దరు కార్యకర్తలకు బాధ్యత

## నరుకూరు లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**

సర్వేపల్లి నియోజకవర్గంలో చెట్లను పెంచే బాధ్యత కార్యకర్తలు నాయకులు తీసుకొని పర్యావరణం కాపాడాలని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మూడవ శనివారం లో భాగంగా మండలంలోని నరుకూరులో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలతో కలిసి చీపురు పట్టి వీధులు శుభ్రం చేశారు మొక్కలు నాటారు. పర్యావరణం పచ్చదనం పై ప్రతిజ్ఞ చేయించారు ఈ



సందర్భంగా మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో 117 పంచాయితీలలో టిడిపి కార్యకర్తలు నాయకులు చొరవ తీసుకొని రెండేసి మొక్కలు నాటి వాటి రక్షణ బాధ్యతను స్వీకరించాలని కోరారురోడ్ల విస్తరణ జరిగినప్పుడు పాత చెట్లు పోతున్నాయని వాటి స్థానంలో కొత్త వాటిని నాటి పర్యావరణం కాపాడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చాలన్న కూటమి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చేందుకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు కోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులు మల్లికార్జున ప్రసాద్ చౌదరి కొణతం రఘు బాబు ఎంపీడీవో వెంకటేశ్వర్లుకూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీసిటీలో వేడుకగా పుస్తకావిష్కరణ సభ

## - శేషాచల కొండకోనల్లో, సముద్రం, శ్రీగంధం పుస్తకాల ఆవిష్కరణ

## - రచయితలు భూమన్, శ్రీనివాసులురెడ్డి కి విమర్శకులు, పుస్తక ప్రియుల ప్రశంసలు

**శ్రీసిటీ, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15, 2025 :**

శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం ప్రఖ్యాత రచయితలు, సాహిత్య విశ్లేషకులు, పుస్తక ప్రియులతో వేడుకగా సాగింది. ఇందులో ప్రముఖ పర్వతారోహకుడు, రచయిత, వక్త భూమన్ రచించిన శేషాచల కొండకోనల్లో పుస్తకాన్ని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆవిష్కరించగా, డా. కనుపూరు శ్రీనివాసులు రెడ్డి రచించిన సముద్రం మరియు శ్రీగంధం అనే రెండు తెలుగు కథా సంపుటాలను డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, సన్నారెడ్డి రాజగోపాలరెడ్డి విడుదల చేశారు. రచయిత భూమన్ తన స్వీయ అనుభవాలతో శేషాచల కొండల అందం మరియు ఆధ్యాత్మిక సారాన్ని వివరిస్తూ ‘శేషాచల కొండకోనల్లో’ పుస్తకాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. తన ప్రకృతి ప్రయాణాన్ని కళ్ళకు కట్టేలా దృశ్యరూపంలో పొందుపరిచారు. పాఠకులను ప్రకృతి ప్రేమికులుగా, ట్రెక్కింగ్ పట్ల ఆసక్తిని పెంచేలా పుస్తకాన్ని రచించారు. రైతులు, స్త్రీలు, మానవ సంబంధిత పలు అంశాలను లోతుగా స్పృశిస్తూ చిన్న చిన్న కథా సంపుటాలను



రచయిత శ్రీనివాసులురెడ్డి తన సముద్రం, శ్రీగంధం పుస్తకాలలో చక్కగా పొందుపరిచారు. సాహిత్యం నాగరికతకు ఆత్మగా అభివర్ణించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, తరాలను తీర్చిదిద్దే స్ఫూర్తినిచ్చే కథల ద్వారా ఇది ముందుకు సాగుతుందన్నారు. సాహిత్య ప్రాభవాన్ని పెంపొందించడానికి శ్రీసిటీ కట్టుబడి ఉందన్నారు. తెలుగు సాహిత్యాన్ని ప్రోత్సహించడంలో శ్రీవాణి నిబద్ధతను ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం పునరుద్ఘాటిస్తుందని ఆయన పేర్కొన్నారు. డా. రవీంద్ర సన్నారెడ్డి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరగడం తాను గౌరవప్రదంగా భావిస్తున్నానని రచయిత భూమన్ అన్నారు. శ్రీసిటీలో విజ్ఞానం, సాంస్కృతిక వృద్ధిని పెంపొందించాలనే ఆయన దృష్టికి సరితూగే రీతిలోనే ప్రకృతి, మానవ సంబంధాలను స్పృశించే అంశాలతో తన పుస్తక సారాంశం ముడిపడి ఉందన్నారు. రచయిత డా.కనుపూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, కథ అంటే కేవలం పదాల సమాహారమే కాదు జీవిత ప్రతిరూపం అని వ్యాఖ్యానించారు. ఈ కథలను పాఠకులకు చేరువ చేయడంలో శ్రీసిటీ–శ్రీవాణి సహకారం అభినందనీ యమన్నారు. సాహితా ¡భివృద్ధికి డా.రవీంద్ర సన్నారెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. పుస్తకావిష్కరణ అనంతరం ప్రముఖ సాహిత్య విమర్శకులు డా.ఆర్.ఎం .ఉమామహేశ్వరరావు, ప్రొఫెసర్ పేటశ్రీ, జింకా నాగరాజు, డాక్టర్ పెళ్లకూరు జయప్రద, డాక్టర్ పెరుగు రామకృష్ణ, రచనల సాహిత్య ప్రాముఖ్యత, కథన శైలి, ఇతివృత్త సంపన్నతపై తమ అవగాహనా దృక్పథాన్ని పంచుకున్నారు. సమకాలీన తెలుగు సాహిత్యంపై పుస్తకాల ప్రభావం, రచయితల విలక్షణమైన కథాకథన శైలి, కథనాల లోని భావోద్వేగ మరియు తాత్విక సమ్మేళనం, నేటి సమాజం లో ఇతివృత్తాల ప్రాముఖ్యతను వివరించారు. శ్రీకృష్ణదేవ రాయ యూనివర్సిటీ (ఎస్కేయూ) మాజీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.కుసుమ కుమారి ప్రసంగిస్తూ రచయితలను అభినందించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళూరుపేట, శ్రీసిటీ ప్రాంతానికి చెందిన సాహిత్యాభిమానులు, పుస్తకప్రియులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అవసరం

## ఈవోపీఆర్డి ఎం రేణుక

**స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 15:**



పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని ఈవోపీఆర్డి రేణుక పేర్కొన్నారు. ఓజిలి సచివాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలోని ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రభుత్వం మంజూరు చేసిన చెత్తకుండీలలో వేయాలన్నారు. పంచాయతీలో ఏర్పాటు చేసిన పారిశుధ్య కార్మికులు ప్రతి ఇంటికి వెళ్లి చెత్తను తీసుకొని వెళ్లి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. తడి పొడి చెత్తను వేరు చేసి కేంద్రాలలో ఎరువులను తయారు చేయాలని తెలియజేశారు. ప్రతి పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ర్యాలీను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు శైలజ, చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి కావ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధికి కృషి



## పంచాయతీ కార్యదర్శి కావ్య

**స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 15:**

పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని పంచాయతీ కార్యదర్శి కావ్య పేర్కొన్నారు. శనివారం కురుగొండ గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలోని ప్రజలు ఇళ్లలోని చెత్తను తడి పొడి చెత్తలుగా వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. ప్రతి ఇంటికి పారిశుధ్య కార్మికులు వెళ్లి ప్రజల నుంచి చెత్తను తీసుకొని చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని చెప్పారు. రహదారులు వెంబడి చెత్తను ట్రాక్టర్లతో చెత్త సంపద కేంద్రాలకు తరలించారు. ఆయా కార్యాలయాలు వద్ద చెత్తను పిచ్చి మొక్కలను తొలగించారు. పంచాయతీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె తెలియజేశారు. పంచాయతీలో ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు.

# పంచాయతీలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి





## కురుగొండలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్

## ఎంపీడీవో విజయలక్ష్మి

**స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 15:**

పంచాయితీలు పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని కురుగొండ గ్రామంలోని చెత్త సంపద కేంద్రం వద్ద స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం అట్టహాసంగా నిర్వహించారు. చెత్త సంపద కేంద్రం వద్ద గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ఆవశ్యకతను వివరించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలను ఉపయోగించి ఎరువులు తయారు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామస్తులు చెత్తను పారిశుధ్య కార్మికులకు అందించి దాడి చెత్త పొడి చెత్తలను వేరుచేసి చెత్త సంపద కేంద్రాలకు తరలించాలని తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు ఇల్లు, పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకొని వ్యాధులు వారిని పడకుండా ఉండాలన్నారు. మురుగునీరు రోడ్లపైకి వదలకుండా ఇంకుడు గుంటలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండా పైపులైన్లను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ ఉండాలన్నారు. తాగునీటి బావులు ట్యాంకులలో క్లోరినేషన్ చేయించి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల వెంబడి, కార్యాలయాలు దగ్గర చెత్తను వేయకుండా చెత్త సంపద కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను ప్రతి పంచాయతీలు విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఎం రేణుక, పంచాయతీ కార్యదర్శి, టిడిపి మండల పార్టీ కన్వీనర్ గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, నాయకులు శ్రీనివాసులు రెడ్డి, ముని రాజా, కిష్టయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# “8 నెలలుగా “జీతానికి నోచుకోని ‘యోగా వాలంటీర్లు’

## ఆయుష్ శాఖ స్పందించాలి

**నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**

జిల్లా వ్యాప్తంగా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న యోగ వాలంటీర్లకు దాదాపు 8 నెలల నుంచి జీతాలుచెల్లించకపోవడంతో వారు ఎవరితో చెప్పుకోలేక వాపోతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఆయుష్ శాఖ ద్వారా ఆయుర్వేద వైద్యశాలలో యోగా వాలంటీర్లను ఏర్పాటు చేసి వారి ద్వారా స్థానికులకు శిక్షణ ఇస్తున్నారు. ఎంతో శ్రమపడి అతి తక్కువ జీతంతో తమ విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లకు క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వకపోవడం దారుణమని స్థానికులు పేర్కొన్నారు. ప్రతినిత్యం తమ విధులను తూచా తప్పకుండా పాటిస్తూ యోగా శిక్షణ ఇస్తున్న వాలంటీర్లకు ఎనిమిది నెలలుగా జీతాలు చెల్లించకపోవడం ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందించకపోవడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి ఈ విషయంలో జోక్యం చేసుకొని వాలంటీర్లకు బకాయిలతో పాటు ప్రతినెల జీతాలు చెల్లించడంతోపాటు ఆయా కేంద్రాలలో యోగా వాలంటీర్లకు కనీస వసతులు కల్పించాలని కోరుతున్నారు

# నాగలాపురంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంద్ర ర్యాలీలో ఎమ్మెల్యే ఆదిమూలం




**నాగలాపురం -స్వర్ణ సాగరం , ఫిబ్రవరి 15:**

ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యుడు కోనేటి. ఆదిమూలం పిలుపునిచ్చారు.శనివారం ఉదయం నాగలాపురం ఎంపీడీవో కార్యాలయనికి ఎమ్మెల్యే చేరుకుని స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర –స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రతి ఒక్క చోట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు.తద్వారా ప్రకృతి తో పాటు, మానవాళికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆరోగ్యవంతమైన జీవనం గడపవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేశారు.ఈ క్రమంలో ఎంపీడీఓ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు సాగిన ఈ ర్యాలీలో స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం.అనే నినాదాలతో సాగించి, చివరగా అధికారులు,ప్రజాప్రతినిధులు ,ప్రజలతో కలిసి ఎమ్మెల్యే స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర అమలు పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# “ఫలించిన జనసేన పోరాటం” మూలస్థానేశ్వర స్వామి ‘కోనేటికి మోక్షం’

## సురేష్ నాయుడుకు భక్తుల అభినందనలు

**వెంకటాచలం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**



సర్వేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మూలస్థానేశ్వర స్వామి దేవ స్థానం కు చెందిన కోనేరు పరిశుభ్రతపై సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు చేసిన పోరాటం ఫలించింది. దేవస్థాన అధికారులు స్పందించడంతో శనివారం జెసిబి సహాయంతో కోనేరు చుట్టుపక్కల గల కంప చెట్లను తొలగించి రహదారిని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయుడు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెంది సుమారు 50 ఎకరాలకు పైగా భూమి కలిగి న ఆలయం అభివృద్ధికి నోచుకోకపోవడం మహాశివరాత్రి సందర్భంగా భక్తులు స్థానం చేసే కోనేరు నీళ్లు కలుషితమైపోయి న క్రమంలో ఈ విషయాన్నినూతన బాధ్యతలు చేపట్టిన దేవాలయ ఈవో మద్దెల మోహన్ దృష్టికి తేవడంతో కోనేటి పరిశు భ్రత బాధ్యతలు చేపట్టి పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు భక్తులకు వీలుగా కోనేటిలో స్నానాలు చేసేందుకు వీలు కల్పించినట్లు తెలిపారుమొత్తం మీద సురేష్ నాయుడు నియోజకవర్గంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి పరిష్కారం కోసం కృషి చేయడం పట్ల స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడుపిని శెట్టి మల్లికార్జున్ సందూరి మణిటిడిపి నేతలు మీసాల సురేంద్ర చిట్టి బోయిన సాయి తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కార్యకర్తలకు పోషణ్ భీ, పఢాయి భీ శిక్షణ కార్యక్రమం.

**నాగలాపురం -స్వర్ణ సాగరం ,ఫిబ్రవరి 15:**



నాగలాపురం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్లో లో పిచ్చాటూరు ఐసిడిఎస్ సిడిపిఓ శోభారాణి ఆద్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ అంగన్వాడి కార్యలర్తలకు శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు నుంచి మూడవరోజు బాగంగా దివ్యంగా పిల్లల కోసం అంగన్వాడి ప్రోటోకాల్, కేసే స్టడీ, గ్రూపుల డిస్కషన్,పిల్లల పెంపకం పై సంరక్షకులకు అవగాహన వివిధ కార్యక్రమాలపై చర్చించారు.ఈ కర్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైసర్ శ్రీదేవి,అంగన్వాడి కార్యకర్తలు, పాల్గొన్నారు.

# స్లాబు పెచ్చులూడి శిథిలావస్థలో పలు పాఠశాలలోని భవనాలు





## బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు

## భయాందోళనలో విద్యార్థులు ఉపాధ్యాయులు

సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 15:

సిఎస్పురం మండలంలోని చెర్లోపల్లి, రేగులచెలక పాఠశాలలోని తరగతి గదులు భవనాలు పెచ్చులూడిపోయి శిథిలావస్థలకు చేరాయి పాఠశాలలోని చదువుతున్న విద్యార్థులు నిరంతరం బిక్కుబిక్కుమంటూ భయాందోళన చెందే పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు స్లాబు పెచ్చులూడి పైన పడుతుందోనని విద్యార్థులు భయపడుతున్నారు. పాఠశాలలో చదువుపై దృష్టి పెట్టాల్సిన సమయములో విద్యార్థులు పెచ్చులూడి తల మీద పడతాయోనని తరగతి గదులలో స్లాబును చూస్తూ విద్య మీద దృష్టి పెట్టలేక పోతున్నారు. ఆ గ్రామాలలో పాఠశాలల భవనాలు నిర్మించి సుమారు 35 సంవత్సరాల గడిచాయి ఇప్పటివరకు ప్రభుత్వము ఆ గదులపై మరమ్మతులు చేపట్టిన దాఖలు కనిపించడం లేదు. గత ప్రభుత్వము నాడు నేడు పథకం ద్వారా పాఠశాల అభివృద్ధికి శ్రీకారం చుట్టినప్పటికీ అధికారులకు మాత్రం శిథిలావస్థలకు చేరిన పాఠశాలలు మాత్రం కనిపించలేదు గతంలో చాలాసార్లు ఈ పాఠశాలకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నప్పటికీ ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు గత రెండు సంవత్సరాల నుండి మండల సర్వసభ్య సమావేశములలో ఈ గ్రామాలలోని పాఠశాలల భవనాల గురించి చర్చ జరుగుతూనే ఉంది ఆయా గ్రామాల సర్పంచులు మొర పెట్టుకుంటున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశంలో అడిగినప్పుడు మాత్రం పై అధికారులకు ప్రపోజల్స్ పంపించామని, మరమ్మతులు చేపడతామని విద్యాశాఖ అధికారులు సర్వసభ్య సమావేశంలలో చెబుతున్నారు తప్ప ఇప్పటివరకు ఆ పాఠశాల భవనాల గురించి పట్టించుకున్న దాఖలు లేవని వారు వాపోయారు ఏదైనా ప్రమాదం జరిగితే స్పందిస్తారా అంటూ ఆయా గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో అయితే చదువుకునే తరగతి గదులన్నీ స్లాబు పైనుండి వర్షపు నీరు కారడంతో తరగతిగదిలలో విద్యార్థులు కూర్చోవడానికి వీలు లేకుండా పోతుందని విద్యార్థులు వాపోతున్నారు చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యా బోధన నిర్వహిస్తున్నారు తరగతి పై గది మొత్తము పెచ్చులూడిపోయి ఇనుప కడ్డీలు కనిపిస్తున్నాయి గోడలు కూడా దెబ్బతిని ఉన్నాయి కిటికీలు కూడా పూర్తిగా చెదలు పట్టి తుప్పుబట్టి ఉన్నాయి పిల్లలను బడికి పంపించాలంటే భయంగా ఉంటుందని తల్లిదండ్రులు తెలిపారు ఎన్నో సంవత్సరాలుగా ఈ పాఠశాలను అధికారులు పట్టించుకోవటం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. మరొక పాఠశాల రేగులచెలక లో వరండా గోడలు పూర్తిగా దెబ్బతిని ఉన్నాయని ఏ క్షణంలో గోడ పడుతుందోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు గది పైభాగమున స్లాబు పెచ్చులు ఊడి కింద పడటంతో భయాందోళనలకు గురవుతున్నారు ఆ పాఠశాలలో ఒక్కొక్క పాఠశాల నుండి 50 మంది విద్యార్థులు చదువుతున్నారు ఇప్పటికీ ఎన్నోసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని గ్రామ సర్పంచులు బత్తుల కృష్ణకుమారి రమణయ్య, కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే తరగతి గదులకు మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

ప్రకాశం

ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9966555303

# వెలుగొండ ప్రాజెక్టుకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలి



## రైతు సంఘం జిల్లా నాయకులు పిల్లి తిప్పారెడ్డి

సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 15.

వెనుకబడిన ప్రాంతమైన పశ్చిమ ప్రకాశం అభివృద్ధి కోసం వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు పిల్లి తిప్పారెడ్డి కోరారు. వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీ నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకరకంగా అధికారంలో ఉన్నప్పుడు మరో రకంగా మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పనులు పూర్తి కాకుండానే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటన చేయడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడమే అన్నారు. ప్రస్తుతం 2027 కల్లా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామంటూ నీటిపారుదల శాఖ మంత్రి ప్రకటించారని ప్రాజెక్టు పూర్తి కావాలంటే 3, 250 కోట్లు అవసరమై ఉండగా ప్రస్తుతం 390 కోట్లు మాత్రమే కేటాయించారని ఈ లెక్కన రెండు సంవత్సరాలలో ఏ విధంగా పూర్తి చేస్తారో వారికే తెలియాలన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయితే భూగర్భ జలాలు పెంపొందుతాయని తద్వారా వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, కూలీలకు పనులు దొరుకుతాయని, తద్వారా వలసల ను నివారించవచ్చునన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరిన్ నీటిని త్రాగుతూ అనారోగ్యం పాలవుతున్నారని వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ఫ్లోరిన్ రైతు నీరు అందుతుందన్నారు. తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని వైద్యశాలకు వెళ్లాల్సిన అవసరం కూడా తప్పుతుందన్నారు. నీటి వనరులు సమృద్ధిగా ఉంటే అన్నీ రంగాలు అభివృద్ధి చెందు తాయాన్నారు. వ్యవసాయ కార్మిక సంగం జిల్లా సహాయ కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో సిఎస్పురం వన్ ఎంపీటీసీ మన్నేపల్లి పెద్దన్న, మహిళా సంఘం నాయకురాలు ఊసా రాజ్యలక్ష్మి, సిఐటియు నాయకుడు ఎస్ తిరుపతి రెడ్డి, కెవిపిఎస్ నాయకుడు బి జేసుదాసు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు బలభద్ర రవి మాదిగా, శ్రీను మాదిగ, సంగిశెట్టి వాసు, వడ్లమాని నారాయణ చారి, కాపుగంటి వెంకటేశ్వర్లు, గుర్రం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భైరవకోనలో అటవీ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం






## కనిగిరి క్షేత్రాధికారి టి ఉమా మహేశ్వరరావు

సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 15.

సి యస్ పురం మండలంలోని ప్రముఖ పర్యటక పుణ్యక్షేత్రమైన భైరవకోనలో అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమమును కనిగిరి క్షేత్రాధికారి టి ఉమామహేశ్వరరావు, భైరవకోన కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి నిర్వహించారు ముందుగా అధికారులు మరియు అటవీ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కార్యక్రమంను ఉద్దేశించి టీ ఉమామహేశ్వరరావు, వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమమును ప్రతి నెల మూడో శనివారం నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ తప్పకుండా పాల్గొని దేవస్థానమును మరియు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేటట్లు సమర్థవంతముగా పనిచేయాలని తెలిపారు అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో కనిగిరి క్షేత్ర అధికారి టి ఉమామహేశ్వరరావు, భైరవకోన కార్యనిర్వాహణాధికారి డి వంశీకృష్ణ రెడ్డి, ముప్పాళ్ళ శ్యామ్ సుందర్ రాజు, ముప్పాళ్ళ శ్రీనివాసరాజు, ఎఫ్ ఎస్ ఓ అలీమ్, ఎఫ్ ఎస్ ఓ జె. వెంకటేశ్వర్లు, బీట్ ఆఫీసర్లు డి బ్రహ్మం, సిహెచ్ మృదుల భారతి, కిషోర్, కేశవ మరియు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం





## క్షేత్ర పరిధిలో విస్తృత పారిశుధ్య చర్యలు

## శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు

సి యస్ పురం, స్వర్ణసాగరం, ఫిబ్రవరి 15.

ప్రకాశం జిల్లా సి యస్ పురం మండలం మిట్టపాలెం గ్రామంలో ఏం చేసి ఉన్నా శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దేవాదాయ ధర్మాదాయ శాఖ వారిచే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్య క్రమమును శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గిరిరాజు నరసింహ బాబు ఆలయ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించిన తదుపరి దేవస్థానం లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును నిర్వహించారు ఈ సందర్భంగా గిరిరాజు నరసింహ బాబు మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-దివస్ కార్యక్రమమును ప్రతి నెల మూడో శనివారం నిర్వహించుటకు ప్రభుత్వము కేటాయించారని ప్రతి నెల మొదటి శనివారం దేవస్థానంలో నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ తప్పకుండా పాల్గొని దేవస్థానంను పరిశుభ్రంగా ఉండేటట్లు ఆలయ సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని కోరారు. స్వచ్ఛ కార్యక్రమం లో భాగంగా ఆలయము ఆవరణలో చుట్టుపక్కల ప్రదేశాలలో స్వచ్ఛ పారిశుద్ధ్య సేవా కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.'

# ఎంపీడీవో ఆఫీసు ఆవరణలో స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం



సి యస్ పురం,స్వర్ణసాగరం ఫిబ్రవరి 15.

స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్ లో భాగంగా సి.యస్.పురం మండల ప్రజా పరిషత్ కార్యాలయమును మరియు పరిసర ప్రాంతాలలో పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సి.యస్.పురం మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఆర్డీవో మహేష్

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:




ధర్మవరం, పట్టణములోని ఆర్డిఓ కార్యాలయంలో ప్రభుత్వ, కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న"ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం"నో రెవెన్యూ డివిజన్ ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. అనంతరం మారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో గల ప్రజలు తమ సమస్యలను ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం లో ప్రతి సోమవారం పరిష్కరించు కునే అవకాశం కలదు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు తప్పక హాజరు అవుతారని, ఏ సమస్యను నైనా విచారణ చేపట్టి, ప్రకటించిన షెడ్యూల్ తేదీలలో న్యాయ పరిష్కారం ఉంటుందని తెలిపారు.

# పేదలకు గ్రామాలలో 3 సెంట్లు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు స్థలాలు ఇవ్వాలి

## పక్కాగృహాలు ప్రభుత్వమే నిర్మించాలి సిపిఐ నియోజవర్గ కార్యదర్శి ముసుగు మధు

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:



ధర్మవరం పట్టణంలో స్థానిక ఎన్జీవోస్ నందు సిపిఐ ధర్మవరం టౌన్, రూరల్ మం డల శాఖా కార్యదర్శుల, సమా వేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి మధు హాజరు కావడం జరిగింది. ఈ సమావే శానికి సిపిఐ పట్టణ కార్యదర్శి రవి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ నారాయణ, యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా, మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు లలితమ్మ , లింగమ్మ, భవాని, నారాయణమ్మ, సిపిఐ పట్టణ నాయకులు శ్రీధర్, ఆదెప్ప, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి మధు మాట్లాడుతూ పట్టణంలో 40 వార్డుల్లో, గ్రామాలలో చాలామంది పేదలు స్థలాలు లేక ఇంటి నిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదు లేక ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం కాపురాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు ఇస్తూ కంకర సిమెంట్, ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం.

# మితికెల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దద్దాల మంజు భార్గవి

సి యస్ పురం,స్వర్ణసాగరం, ఫిబ్రవరి 15.



సియస్ పురం మండలం ఒబ్బిరెడ్డిపల్లి గ్రామం లో దర్శిగుంట పేట మాజీ ఎంపీటీసీ వైస్సార్సీపీ ప్రకాశం జిల్లా టియుసి అధ్యక్షులు మితికెల గురవయ్య తమ్ముడు కుమార్తె మితికెల గాయత్రి కళ్యాణ మహోత్సవం లో కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి మంజు భార్గవి పాల్గొని ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు మండలం ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి, జిల్లా టి యు సి అధ్యక్షులు మితికెల గురవయ్య,దద్దాల రాములు, సర్పంచ్ బొట్ల చిరంజీవి, పందిల్ల యల్లయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, పందిల్ల వెంగాళరావు, మర్రి రమేష్ బాబు, ముత్యాల తిరుపతి రెడ్డి, రేగలగడ్డ చిన్న నరసింహులు, సిపి వెంకటరమణ, మితికెల గురునాథ్, మితికెల వరుణ్ కుమార్, ఎలిక అచ్చయ్య, మన్నం మాధవ రావు, ఈర్ల శ్రీను, సోషల్ మీడియా కో-కన్వీనర్ కంటూ కేశవ తదితరులు పాల్గొన్నారు.

# రక్తం కావలసినవారు నేరుగా బ్లడ్ బ్యాంకు కు వెళ్ళవచ్చు

## దళారులను నమ్మవద్దు కన్నా వెంకటేష్

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:

ధర్మవరం, రక్తం కావలసినవారు నేరుగా బ్లడ్ బ్యాంకుకు వెళ్ళవచ్చునని, దళారులను నమ్మవద్దని రక్త బంధం ఆర్గనైజేషన్, రజనీ ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థలో బ్లడ్ బ్యాంకు అందుబాటులో ఉన్నాయని, ఎమర్జెన్సీ ఉన్నప్పుడు తాము తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి నేరుగా వెళ్లి ప్రభుత్వ అనుమతి ధరల ప్రకారం చెల్లించవచ్చునని తెలిపారు. మధ్యవర్తుల ఫోన్ నెంబర్ల ద్వారా మోసపోకూడదని ప్రజలకు తెలియజేయడం జరుగుతోందని వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందే వారికి రక్తం అవసరమైతే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ అనంతపురం వారి ద్వారా 800 రూపాయలు(అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి మాత్రమే), ఇతరత్రా ప్రైవేట్ ఆసుపత్రులకు 1400 రూపాయలు, అలా కాకుండా రక్తం ఇచ్చి బ్లడ్ కావలసిన వారికి 1100 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుందని, ప్రమాదాలు జరిగినప్పుడు మీరు ఇచ్చిన రక్తం వారికి పునర్జన్మను ఇస్తుందని తెలిపారు. కావున ప్రజలు రక్తమును కొనుగోలు చేసేవారు గమనించాలని తెలిపారు.

# కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస వర్మను కలిసిన కొండిశెట్టి వెంకటరమణయ్య

పామూరు స్వర్ణసాగరం, ఫిబ్రవరి 15.



బిజెపి నూతన జిల్లా అధ్యక్షులుగా సెగ్గం శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారానికి బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య పాల్గొని సెగ్గం శ్రీనివాసరావును శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిలు గా విచ్చేసిన కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మరియు రాష్ట్ర సంఘటన కార్యదర్శి జి మధుకర్ జీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ మరియు రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్ జి ని కలిసిన సందర్భంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పలు సూచనలు తెలియపరిచారని తెలిపారు. నూతనముగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు తో కలిసి జిల్లాలోని బిజెపి నాయకులు మండల పార్టీ నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఖచ్చితముగా గుర్తింపు లభిస్తుందని పార్టీ కోసం నాయకులు కార్యకర్తలు నిరంతరముగా శ్రమించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను చురుకుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి ప్రతి పథకము ప్రజలకు చేరువ కావాలి ఇందుకు కూటమి పార్టీలను సమన్వయం చేసుకుంటూ బిజెపి నాయకులు కార్యకర్తలు ముందుకు వెళ్లి పార్టీని బలోపేతం చేయాలని కోరారని తెలిపారు.

# పట్టణ పరిశుభ్రతే మా ధ్యేయం

## మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

ధర్మవరం స్వర్ణ సాగరం,ఫిబ్రవరి 15:




ధర్మవరంబీబీ పట్టణ పరిశుభ్రతే మా ధ్యేయము అని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలుచోట్ల ఇంటింటికి చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన సదస్సును తెలియజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా శానిటరీ ఇన్స్పెక్టర్లకు సచివాలయ ఉద్యోగస్తులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు పట్టణంలో ఎక్కడ కూడా చెత్త లేకుండా చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని వారు తెలిపారు. ఏ వార్డులోనైనా చెత్త సేకరణ జరగలేదన్న సమాచారం అందితే సచివాలయ ఉద్యోగులతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ల పైన తగు చర్యలను తీసుకుంటామని వారు హెచ్చరించారు. తదుపరి సిద్దయ్యగుట్ట వద్దగల అన్న క్యాంటీన్ ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ భోజనం చేస్తున్న ప్రజలతో నేరుగా మాట్లాడి భోజనం యొక్క రుచి, నాణ్యత ఎలా ఉంది అని వారు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని అన్నా క్యాంటీన్ సిబ్బంది తప్పక పంపిణీ చేయాలని, ఎక్కడ ఎటువంటి ఫిర్యాదులు అందకుండా జాగ్రత్తలు వహించాలని వారు తెలిపారు. ప్రతిరోజు పట్టణంలో ఉన్నటువంటి రెండు క్యాంటీన్లలో ఉదయము అల్పాహారం, మధ్యాహ్నము, రాత్రి భోజనమును 350 మందికి పైగా పేద ప్రజలు భోజనం చేయడం నిజంగా సంతోషిదాయకమని వారు తెలిపారు.శానిటరీ ఇన్స్పెక్టర్లు సామ్సంగ్, కేశవ, మేస్త్రీలు, సచివాలయ శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు."

# హేమావతి గ్రామ పంచాయతీ నందు స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛదివస్

అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి15





స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా హేమావతి పంచాయతీ పంచాయతీలో పారిశుధ్య పనులు నిర్వహించే క్రమం లో ప్రజలు మరియు ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం గురుంచి మరియు చెత్త సేకరణ మరియు విభజన తడి చెత్త మరియు పొడి చెత్త వేరు చేయుట, అదే విధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించుట, ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రం పూర్తి స్థాయిలో పని చేయుట తదితర అంశాలపై అవగాహన కల్పించుటకు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు , కలిసి గ్రామం లో ప్రధాన వీధుల గుండా స్వచ్ఛత ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ వద్ద మానవ హారం ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ తిప్పేస్వామి , ఎంపిటిసి సభ్యులు ఓంకార్ స్వామి, మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, మాజీ ఎంపీటీసీ సభ్యులు శివకుమార్, నాయకులు గొల్లమరణహళ్లి రామచంద్ర, కృష్ణ మూర్తి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పెనుకొండ డివిజనల్ పంచాయితీ అధికారి శివనారాయణ రెడ్డి , ఎంపిడిఓ రామారావు , ఈఓఅర్డి నాగముని పాల్గొన్నారు.

# మండలంలో ప్రభుత్వ ఉద్యోగుల పై దుష్ప్రవర్తనను సహించబోము

## ఎంపీడీవో సాయి మనోహర్

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15బీ

ధర్మవరం, ఈనెల 11న పోతుకుంట గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌ను దుర్భాషలాడిన దురదృష్టకర సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము అని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులందరి భద్రత,శ్రేయస్సును కాపాడటానికి మేము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటిస్తున్నాము అని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగులపై ఇలాంటి దుస్ప్రవర్తన లేదా దాడులను సహించబోము అని వారు స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు. ఇటువంటి సంఘటనలు సమర్థవంతమైన పాలనకు ఆటంకం కలిగిస్తాయి అని, ప్రజలకు సేవ చేయడానికి అంకితమైన వారికి ప్రతికూల వాతావరణాన్ని సృష్టిస్తాయి అని తెలిపారు. మా యొక్క జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బందికి మరింత మద్దతు ఇవ్వడానికి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా నిరోధించడానికి, మేము ఒక కార్యక్రమమును చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా డైలీ యువర్ ఎంపీడీవో సెల్ నెంబర్ 9490610505" జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది దాడి, వేధింపులు లేదా ఇతర పని సంబంధిత సమస్యల గురించి నివేదించడానికి ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయబడింది అని తెలిపారు. అన్ని నివేదికలు గోప్యంగా పరిగణించబడతాయి అని, వెంటనే విచారించబడతాయి అని తెలిపారు. సమస్యలను సమిష్టిగా పరిష్కరించడానికి, అవసరమైన చర్యలు తీసుకోవడానికి మేము కట్టుబడి ఉన్నాము అని స్పష్టం చేశారు. ఉద్యోగుల గ్రీవెన్స్ పరిష్కార సెల్: ఎంపీపీ ధర్మవరంలోని ఉద్యోగుల గ్రీవెన్స్ పరిష్కార సెల్ జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బందికి అంద బాటులో ఉంటుందని, వారి సమస్యలను అక్కడ తెలియజే యవచ్చు అని తెలిపారు. ముందుకు వచ్చే ఉద్యోగుల వివ రాలు గోప్యం గా ఉంచబడుతుందని తెలిపారు. ఈ అవకా శాన్ని ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని, సమర్థ వంతమైన ప్రజాసేవ కోసం కార్యాలయ వాతావరణం చాలా అవసరమని వారు తెలిపారు. పోతుకుంటలో జరిగిన సంఘ టనలు ఆమోదం కాదని ఇటువంటివి మరలా పునరావృతం కాకూడదని తెలిపారు. సమన్వయముతో ఉద్యోగులందరూ కూడా కలిసి పనిచేయాలని సమాచారాన్ని వారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. సమర్థవంతమైన ప్రజాపాలనకు అవసరమైన మద్దతులను అందిస్తామని ఇందుకోసం మేము కట్టుబడి ఉంటామని వారు స్పష్టం చేశారు.

# దర్శి లోని ఎన్టీఆర్ పార్క్ నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:

దర్శి పట్టణం, కురిచేడు రోడ్డు లోని ఎన్టీఆర్ పార్క్ నందు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని అందరిచేత ప్రతిజ్ఞ చేపించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ఎనిమిది నెలల కూటమి పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు, ప్రజల ఆస్తులకు కూటమి రాకతో రక్షణ ఏర్పడింది. మీరు చూస్తున్నారు మన కూటమి ప్రభుత్వంలో మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి నిరంతరం పడుతున్న తపన మనం చూస్తున్నాం. గత ఐదేళ్ల పాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని విధాల వినాశనం చేశారు, విధ్వంసం సృష్టించారు, అభివృద్ధి లేకుండా అభద్రతను పెంచారు, పారిశ్రామికవేత్తలు పారిపోయారు, తిరిగి పాలనను గాడిలో పెట్టేందుకు మన ముఖ్యమంత్రి పడుతున్న తపన ప్రజలందరూ గమనిస్తున్నారు అని అన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టి వేశారు అన్నారు. సంక్షోభాన్ని అధిగమించి ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా మనం ముందుకు వెళుతున్నాం. ఎనిమిది నెలల కూటమి పాలనలో ఒకటో తేదీ క్రమం తప్పకుండా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ లను ఇవ్వగలిగాం. అదేవిధంగా మిగిలిన సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం ఒకటో తేదీ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళుతున్నాం. గ్రామాల్లో పట్టణాల్లో గుంతలు లేని రోడ్ల కోసం పనులు ప్రారంభించాం, ప్రతి పల్లెను అభివృద్ధి పల్లెగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నాం అని అన్నారు. ఇలా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు కృషి చేస్తున్నాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు త్వరలో మెగా డీఎస్సీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇస్తున్నారు. అదే విధంగా పేదవానికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్ లను తిరిగి పునరుద్ధరించగలిగం, అమరావతి రాజధానిని తిరిగి ప్రారంభించుకుంటున్నాం. అమరావతి పనులను చక చక పూర్తి చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. పోలవరం పనులు కూడా పూర్తిచేసి రానున్న మూడేళ్లలో అమరావతి పోలవరం పూర్తిచేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దుకునేందుకు ఒక ప్రణాళిక బద్దంగా మన ప్రభుత్వం ముందుకు వెళుతుంది అని అన్నారు. అదే స్పూర్తితో మనం దర్శి ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతున్నాం. సాంకేతికంగా నేను ఓడినప్పటికీ ప్రజల హృదయాల్లో గెలిచాను అని అన్నారు. దర్శి ప్రజల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది, లక్ష మంది నాకు ఓట్లు వేసి నా గెలుపుకు ఎదురొడ్డి పోరాడారు. కుల మతాలకతీతంగా నన్ను ఒక సోదరిగా ఆదరించారు. అందుకే నేను దర్శి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాను. నేను నాన్ లోకల్ అన్నారు లోకల్ అన్న నాయకుడు కనిపించకుండా మొహం చాటేసి తిరుగుతున్నారు. అసెంబ్లీకి వెళ్లరు, ప్రజాసమస్యలు మాట్లాడరు, దర్శి అభివృద్ధి పట్టించుకోరు. విమర్శలు మాత్రమే చేస్తారు. కులాలు, మతాల పేరుతో రెచ్చగొట్టే ఆ పార్టీ నాయకులను ప్రజలు చీకొడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. నేను వారంలో ఒక్కరోజు కూడా విశ్రాంతి లేకుండా దర్శి ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు, దర్శిని మార్గదర్శక తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకొని పనిచేస్తున్నాను. 5000 మందితో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించాం. ప్రతి ఒక్కరికి ఆరోగ్యం మన కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంది. అటు ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సేవలు మెరుగుకు కృషి చేస్తున్నాను. దాంతో పాటు నేను ఒక డాక్టర్ గా దర్శి ప్రాంతంలో మెగా మెడికల్ ఉచిత క్యాంపు నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించాను. అదే విధంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహించాము. ఇక ఉపాధి అవకాశాలు పెంచేందుకు మెగా జాబ్ మేళాను కూడా నిర్వహించాం. తద్వారా అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించగలిగాం. ఇక దీంతో పాటు గత వైసిపి పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దాలుగా ఉన్న దర్శిలో అసంపూర్తిగా ఉన్న పథకాలను పూర్తి చేసేందుకు, అటు ప్రభుత్వానికి ఇటు మంత్రుల వద్దకు, అధికార యంత్రాంగం చుట్టూ తిరుగుతూ పనులను ప్రారంభించుకోగలిగాం. ప్రజా విరాళాలతో టీటీడీ కల్యాణ మండపం ప్రారంభమైనప్పటికీ వైసీపీ పాలకులు పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. టీటీడీ కళ్యాణమండపం నిర్మాణానికి మనం నడుం బిగించాం. అదే విధంగా దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ తిరిగి ప్రారంభించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాం. మినీ స్టేడియం నిర్మాణం, మున్సిపల్ కార్యాలయం నిర్మాణం, సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం, దొనకొండ పారిశ్రామికవాడ అభివృద్ధి, వ్యవసాయ మార్కెట్ యార్డులో కోల్డ్ స్టేజి నిర్మాణం, అన్న క్యాంటీన్ ఏర్పాటు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుకుంటున్నాం. అభివృద్ధి అజెండాగా కుల మతాలకతీతంగా దర్శి ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు నా వంతు నేను కృషి చేస్తున్నాను. నేడు చూస్తున్నారు స్వచ్ఛ మిషన్ లో భాగంగా మన పార్కును మనమే అభివృద్ధి చేసుకుందామని ఈ మంచి కార్యక్రమాన్ని మన మంచి ప్రభుత్వంలో ప్రజా భాగస్వామ్యంతో చేపట్టగలిగాము. అదే విధంగా తాగునీటి అవసరాలు తీర్చేందుకు కూడా శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి జరుగుతుందని తెలియజేస్తున్నాను. సాగునీటి కష్టాలను తొలగించి అన్నదాతకు గిట్టుబాటు ధర కల్పించి రైతాంగానికి మేలు చేసే కార్యక్రమాన్ని కూడా మేము తీసుకుంటున్నాం. దర్శి నియోజకవర్గంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులతో సమన్వయంతో ఒక కుటుంబ సభ్యురాలుగా ముందుకు వెళతానని అందరి సహకారంతో అభివృద్ధి ప్రాంతంగా చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ స్పూర్తితో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తానని మీ అందరికీ మాట ఇస్తున్నాను. గడిచిన ఎన్నికల్లో నాపై దాడులు చేశారు, హత్యాయత్నానికి పాల్పడ్డారు, నాకోసం అనేక మంది కార్యకర్తలు ఎదురొడ్డి పోరాడారు, అయినా ఎన్నికల తర్వాత అమాయక ప్రజలపై ఉన్న కేసులను తొలగించాలని రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల్లో ఉన్న అమాయకులపై ఉన్న కేసులను తొలగించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రభుత్వంతో మాట్లాడి కేసులు, రౌడీషీట్లు తీసివేయించిన ఘనత మనకూటమి ప్రభుత్వానిదని మీ అందరూ అర్థం చేసుకోవాలి అని అన్నారు. అదే విధంగా స్వేచ్ఛ యొక్క పాలనకు ఎలాంటి అల్లర్లు గొడవలు లేకుండా దర్శి ప్రాంతంలో ప్రశాంతత నెలకొనేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషిని కూడా ఈ సందర్భంగా అభినందిస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు మా వంతు సహకారం అందించామని కూడా తెలియజేస్తున్నాము. అవినీతి అక్రమాలకు దూరంగా అభివృద్ధి ఎజెండాగా మా పాలన ఉంటుందని మరొక్కసారి తెలియజేస్తూ ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంతున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమం లో టిడిపి యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, డి.ఎస్.పి బి లక్ష్మీనారాయణ, రామారావు, ఎస్సై మురళి, తహశీల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో కృష్ణమూర్తి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ మహేష్, నియోజకవర్గం లోని దొనకొండ, ముడ్లమూరు, కురిచేడు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, కూరపాటి శ్రీను, పిడతల నేమిలయ్య, బిజెపి నాయకులు తిండి నారాయణ రెడ్డి, మండపాకుల శ్రీనివాస రావు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు వాసు, వివిద హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మున్సిపల్ శాఖా సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, పోలీస్ శాఖ, స్వచ్ఛసంస్థలు, విద్యార్థిని, విద్యార్థులు, మహిళలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డాక్టర్ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో మన ఊరు మనం బాగు చేసుకుందాం

దర్శి, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పిలుపు మేరకు దర్శి పట్టణంలో మహిళలు, పిల్లలు, పెద్దలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్కుకు తరలి వచ్చినందుకు, ప్రజానీకానికి డాక్టర్ లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు. మూతబడ్డ ఎన్టీఆర్ పార్కును తెరిపించుకున్నాం. పిల్లలకు, పెద్దలకు ఆహ్లాదాన్ని అందించే విధంగా తిరిగి పార్కును ప్రారంభించుకున్నాం. మన కూటమి ప్రభుత్వంలో మన రాష్ట్రాన్ని బాగు చేసుకోవడం మన ఊరిని బాగు చేసుకోవడం ఆస్ఫూర్తితో తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా డాక్టర్ లక్ష్మీ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర , స్వచ్ఛ ఆంధ్రగా చేయి చేయి కలుపుదాం మన ఊరు మనం బాగు చేసుకుందాం అని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు.

# విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా శనివారం మడకశిర పట్టణం ఆదిరెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత, ఉపాధ్యాయులు శివన్న మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని పరిశుభ్రత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

స్వర్ణసాగరం



# బాల్య క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:**

బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వైద్య ఆరోగ్యశాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పురపాలక శాఖ పరిధిలోని టకారి పాలెం లో బాల్య క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మన దేశంలో పిల్లల్లో క్యాన్సర్స్ పెద్దవారితో పోలిస్తే ఐదు శాతం వరకూ ఉంటాయని ప్రతి సంవత్సరం దాదాపు 45 వేల మంది పిల్లలు క్యాన్సర్‌కు గురవుతున్నారని అన్నారు. ఆడుకునే పసిప్రాయం, అభం శుభం తెలియని అమాయకత్వం, క్యాన్సర్ అనే పదానికి అర్థమే తెలియని బాల్యం కానీ, ఇదేమీ క్యాన్సర్‌కు అడ్డుకాదని ముందుగా గుర్తించి చికిత్స చేయిస్తే క్యాన్సర్ బారి నుండి బాలలను కాపాడుకోవచ్చు అని అన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ ప్రియర్షా నందా మాట్లాడుతూ పెద్దవారిలో వచ్చే అన్ని క్యాన్సర్లు పిల్లల్లో వచ్చే ప్రమాదం



ఉన్నా కొన్ని క్యాన్సర్స్ పిల్లల్లో ఎక్కువగా ఉంటాయని అవి రక్త సంబంధిత క్యాన్సర్ లుకేమియా, మెదడులో వచ్చే కణితులు బ్రెయిన్ ట్యూమర్, లింఫోమా, సాఫ్ట్ టిష్యూ సార్కోమా పిల్లల్లో క్యాన్సర్ ఎటువంటి లక్షణాలు కలిగించకుండానే సడన్‌గా జ్వరం వంటి లక్షణాలతో బయటపడవచ్చు. ఒకరిని లేదా ఇద్దరిని అపురూపంగా పెంచుకొనే తల్లిదండ్రులు పాపకో, బాబుకో క్యాన్సర్ అని తెలియగానే ఎంతో తల్లడిల్లి పోతారని తీవ్రమైన మానసిక కుంగుబాటుకు గురవుతారు కానీ, కొంత ఉపశమనం కలిగించే విషయం ఏమిటంటే పిల్లల్లో క్యాన్సర్లు చాలావరకూ పూర్తిగా నయం చేయదగినవే. మన ముందు కనిపించే చాలామంది సెలబ్రెటీలు, సినిమా తారలు చిన్నప్పుడు క్యాన్సర్‌కు గురయినా, ట్రీట్‌మెంట్ తీసుకొని అందరిలాగానే సాధారణ జీవితం గడుపుతూ వారు ఎంచుకున్న రంగంలో ముందుకు వెళ్తున్నారుని అవగాహన కలిగించారు.కార్యక్రమంలో ఎ ఎన్ ఎం లక్ష్మి, పారా లీగల్ వాలంటీర్లు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్,దాసరి మురళి,ఆశా కార్యకర్తలు, విద్యార్థులు,పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాల పంపిణీ

**వరదయ్యపాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**

వరదయ్యపాలెం మండలం తాసిల్దార్ కార్యాలయంలో పట్టాల పంపిణీ మంజూర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యవేడునియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ పేద ప్రజలకు ఇల్లు లేనివారికి ఇళ్ల పట్టాలు ఇంటి స్థలాలు ఉన్నవారికి ప్రాజెక్టర్ సర్టిఫికెట్ పేద ప్రజలకు అందే విధంగా అధికారుల సమక్షంలో కూటమి ప్రభుత్వ నాయకుల సమక్షంలో ప్రజలకి మంచి జరగాలి గ్రామ భవిష్యత్తు అభివృద్ధి చెందాలి అంటూ ఆదిమూలం అన్న అధికార సమక్షంలో ప్రజల సమక్షంలో కూటమి ప్రభుత్వ నాయకుల సమక్షంలో మొదటిగా ఎమ్మె





ల్యే మాట నిజం రెండవ దిగా ఎమ్మెల్యే సేవ నిజం ప్రజల సమక్షంలో మాట్లా డుతూ ప్రజలకు సేవ చేయాలంటే మండల నాయకులు అధికారులు సన్నిహితంగా ఉండి ప్రజ లకు ఏ విధంగా మంచి చేయాలని మన ఆలో చనలో ముందు కదలలే తప్ప మన హృదయాల్లో ఎలాంటి కల్మషం లేకు ండా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రతి పేద ప్రజ లకు అందించే విధంగా ప్రతి పేద ప్రజలకు ఇల్లు పట్టాలు ఏ విధంగా ఇది జరగాలంటే అధికారులు నాయకులు ఒకే తాటిపై నడిచి పరీక్షించి పేద ప్రజలకు మంచి చేస్తుంటే ఇటు ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుంది ప్రతి ఒక్కరూ గమనిం చవలసిన నాయకులు ప్రతినిధులు అధికార య ంత్రాంగం సమైక్యంగా మండలాల్లో కూర్చొని నిర్ణయం తీసు కుంటే మండల భవిష్యత్తు బాగుంటది గ్రామాలు కూడా అభి వృద్ధి చెందుతాయని తెలియపరిచారు ఎమ్మెల్యే మండల నాయకులు ఒకే తాటిపై నడిచినట్లయితే ఏడు మండలాలకు సంబంధించిన నాయకులకు శాసనసభ్యులు నేను ప్రజలకు మంచి చేసినవారిగా ప్రజలకు నాయకులకు అందుబాటులో ఉంటా

# మడకశిర మెగా జాబ్ మేళాకు మెగా స్పందన...





## మడకశిర ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు

**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**

మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిరలో నేడు నిర్వహించిన మెగా జాబ్ మేళాకు మెగా స్పందన లభించింది. 1300మందికి పైగా అభ్యర్థులు ఈ మెగా జాబ్ మేళాకు హాజరై ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. 50కి పైగా కంపెనీలు నిర్వహించిన వివిధ ఇంటర్వ్యూల్లో 400లకు పైగా అభ్యర్థులు ఉద్యోగాలు పొందారు. అంతేగాకుండా మరో 300లకు పైగా అభ్యర్థులు షార్ట్ లిస్ట్ అయ్యారు. వివిధ రకాల ఇంటర్వ్యూల అనంతరం వీరికి కూడా ఉద్యోగావకాశాలు లభించనున్నాయని కంపెనీల ప్రతినిధులు తెలిపారు. మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన రావడం పట్ల ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి సంతోషం వ్యక్తం చేశారు.

జాబ్ మేళా జరిగే తీరును ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ పరిశీలించారు. అభ్యర్థులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అభ్యర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రాజు మీడియాతో మాటా డుతూ...గత ఐదేళ్ల పాటు రాష్ట్ర యువత ఉద్యోగావకాశాలు లేక ప్రక్కనున్న రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోవాల్సిన దుస్థితి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు ఉద్యోగావకాశాలు తమకు అందుబాటులోకి వస్తున్నాయి. యువత ఎక్కడికీ వలసలు వెళ్లకుండా తమ సొంత ప్రాంతాల్లో ఉండి, వర్క్ ఫ్రం హోమ్ చేసుకుంటూ కుటుంబానికి దగ్గరగా ఉండే అవకాశాలు కూడా కూటమి ప్రభుత్వం ఇస్తోంది. యువత రానున్న రోజుల్లో ప్రభుత్వం అందించే నైపుణ్యాలను అందిపుచ్చుకుని మరిన్ని ఉద్యోగాలు సాధించాలి. బాగా చదువుకుని తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలి. దీనికి మా వంతు సహాయ సహకారాలు అందించేందుకు మేం సిద్ధంగా ఉన్నామని ఎం.ఎస్.రాజు అన్నారు. మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి మాట్లాడుతూ...మెగా జాబ్ మేళాకు ఇంతటి స్థాయిలో స్పందన లభించడం ఆనందంగా ఉంది. యువత ఉద్యోగాల కోసం ఏ విధంగా ఎదురుచూస్తున్నారో ఈ రోజు అర్థమైంది. జగన్ రెడ్డి దుర్మార్గపు పాలన రాష్ట్ర యువత భవిష్యత్తుకు శాపంగా మారింది. రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి యువత భవిష్యత్తుకు బంగారుబాటలు వేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మేం కూడా యువతకు తగిన సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహిస్తామని తిప్పేస్వామి అన్నారు. మెగా జాబ్ మేళా నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలను ఉద్యోగాల కోసం వచ్చిన అభ్యర్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని యువతను అభినందించారు.

# టీడీపీ కండువా కప్పుకొన్న ఆగళి మండల వైసీపీ నాయకులు.

**ఆగళి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**



ఆగళి మండలం ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ హేమంత రాజు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి మడకశిర ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మడకశిర పట్టణం ఆర్ అండ్ బి అతిథి గృహం నందు ఆగళి మండల ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ హేమంత్ రాజు, ఎంపీటీసీలు నాగరాజు, సురేష్, సీనియర్ నాయకులు గోవిందప్ప, వీరితో పాటు 100 కుటుంబాలకు పసుపు కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ రేణుక కామరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న విషయం తెలుసుకొని మడకశిర నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృష్ణార్జునలుగా కలిసి అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్న చతురతను చూసి అవినీతి వైసీపీ పార్టీలో ఉండలేక కూటమి ప్రభుత్వంలో ఆగళి మండలం అభివృద్ధి జరుగుతుందని ఆలోచించి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జడ్పీటీసీ సభ్యులు ఉమేష్, గురుమూర్తి స్వామి, కన్వీనర్లు కుమార్ స్వామి, లక్ష్మీనారాయణ, మద్దన కుంటప్ప, గణేష్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నరసింహప్ప బసవరాజు, సర్పంచ్ నరసింహమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, నాగరాజు, నరేష్ కన్నా, ప్రధాన కార్యదర్శి రంగేగౌడ్, కె ఎన్ పల్లి సురేష్ , శివప్ప, షౌకత్ ,మంజు చరణ్, నాయకులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డును అందుకున్న గుత్తి శ్రీధర్



**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15బీ**

రాజధాని ఢిల్లీ యూనివర్సిటీ ప్రాంగణంలో కనిగిరి నుండి వారణాసి వరకు వివిధ సేవా కార్యక్రమాలు పేదల ఉపాధి కొరకు ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు గుర్తింపుగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డెవలప్మెంట్ యూనివర్సిటీ వారు గుత్తి శ్రీధర్ కు డాక్టరేట్ అవార్డు ఇవ్వడం జరిగింది. కనిగిరి ప్రాంతం పేరు రాజధాని ఢిల్లీలో వి నెట్ల గుర్తింపు పొందిన డాక్టర్ గుత్తి శ్రీధర్ కి మనస్ఫూర్తిగా కనిగిరి వాస్తవ్య ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

# రెగ్యులర్ తహసిల్దార్ ను నియమించండి

## - వైయస్సార్ సిపి మండల కన్వీనర్ డిమాండ్

**అమరాపురం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**



అమరాపురం మండలానికి రెగ్యులర్ తహసీల్దారును నియమించి ప్రజల రెవిన్యూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని అమరాపురం మండల వైయస్సార్సీపి కన్వీనర్ త్రిలోక్నాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలో ప్రజలకు అందుబాటులో రెవిన్యూ సౌకర్యాలు లేక ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు.మండల రైతులు,విద్యార్థులు రెవిన్యూ కార్యాలయంలో అధికారులు లేక ప్రతినిత్యం కార్యాలయం వద్దకు వచ్చి వెనుతిరిగే పరిస్థితి నెలకొన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఫ్రీ హెూల్డ్ పేరిట ఉన్న క్రింది స్థాయి అధికారులు సిబ్బంది కూడా డివిజన్ ,జిల్లా కేంద్రానికి తరలి వెళ్లడం ద్వారా ప్రజల ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్న కూడా రెగ్యులర్ అధికారులు లేని కారణంగా ఇంచార్జ్ పాలన కొనసాగుతున్నట్లు తక్షణం ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు తహసిల్దార్ కార్యాలయంలో రెగ్యులర్ తహసిల్దార్ తో పాటు ఖాళీగా ఉన్నపోస్టులను భర్తీ చేసి ప్రజలకు అందుబాటులో రెవెన్యూ సేవలను తీసుకురావాలని ఆయన కోరారు.మండలంలో రెగ్యులర్ తహసిల్దార్ లేనందున విద్యార్థులు రైతులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే నియమకాలు చేపట్టకపోతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారులను నియమించే వరకు పోరాటంచేస్తామన్నారు.

# మధ్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు వడ్డించిన ఎంఈఓ శ్రీధర్



**రోళ్ల స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**

రొళ్ల మండలం విద్యాశాఖ అధికారి శ్రీధర్ శనివారం మండల పరిధిలోని రంగనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థి, ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పాఠ్యాంశాల బోధనలపై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి ప్రత్యక్షంగ సమస్యలు తెలుసుకొన్నారు .ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పేద విద్యార్థులు కష్టపడి చదువకుని తల్లి దండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. సమయం వృథా చేసుకోకుండా కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. చిన్నప్పటి నుంచి ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకుని దానికి అనుగుణంగా ముందకు సాగాలన్నారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజనం రుచి చూసి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు .

# సేవాలాల్ ఆలయం ప్రారంభోత్సవం లో పాల్గొన్నారు రఘువీరారెడ్డి

**మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**



మడకశిర మండలం జిల్లెడుకుంట సేవాలాల్ ఆలయం ప్రారంభోత్సవం గ్రామస్తుల పిలుపు మేరకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్ పాల్గొన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రఘువీరారెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేసేందుకు కృషిచేసి తండాలో నివసించే అమాయక ప్రజల కోసం అనేక మహిమలు చాటారన్నారు. అనంతరం రఘువీరారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దొనకొండ మండలంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**దొనకొండ, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:**



జిల్లా కలెక్టర్ వారి అదేశముల మేరకు 3 శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కి స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా దొనకొండ మండలంలోని అన్నీ గ్రామ పంచాయతీల పరిధి నందు వున్న వీధి వెంట ఉన్న చెత్త కుప్పలు తొలగించడం జరిగినది. మరియు బ్లీచింగ్, సున్నం చల్లించడం, గ్రామ ప్రజలచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేపించడం జరిగినది. అనంతరం దొనకొండ లోని మండల కార్యాలయము నందు ఎంపీడీఓ ,ఈఓపిఆర్, ఆర్‌డి అయిన షేక్ ఆదామ్ షఫీ మరియు అని గ్రామ పంచాయతీ లలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ , అడ్మినిస్ట్రేషన్ అధికారి, దావూదు,స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ రమేష్ మరియు ఆఫీసు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పి. కృష్ణమూర్తి ఎం. శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శేషమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కడియాల లలిత్ సాగర్



**కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:**

కురిచేడు మండలం, పడమర వీరాయిపాలెం గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు తిరువైపాటి నరసింహారావు భార్య శేషమ్మ స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ శనివారం సాయంత్రం వారి నివాసం నకు వెళ్లి శేషమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి తదుపరి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమం లో కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నేమిలయ్య, మాజీ మండల టిడిపి అధ్యక్షులు కాట్రాజు నాగరాజు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుణ, వలి, క్లస్టర్ వెంకటేశ్వర్లు, వివిద హెూదాల్లో ఉన్న టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

# బాలలందరు ఆధార్ కార్డులు పొందాలి



## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:**

పిల్లలందరు ఆధార్ కార్డు పొందాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం పిల్లల ఆధార్ కార్డు మంజూరు కేంద్రాలను పర్యవేక్షణ లో భాగంగా కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్ అంగనవాడి కేంద్రం లో నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్ ను కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాల్లో చిన్నారులకు ఐరిష్, వేలిముద్రల సహాయంతో ఆధార్ నెంబర్లు మంజూరు చేయనున్నారని ఆధార్ కార్డు లేని పిల్లల తల్లిదండ్రులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా బాలలందరికి ఆధార్ కార్డులు ఉండాలని లక్ష్యంగా ఆధార్ నమోదు కార్యక్రమం చేపట్టారని ప్రజలు ఇది గమనించాలని తెలిపారు. భవిష్యత్ లో ఆధార్ కార్డు లేకపోతే ప్రభుత్వం అందించే సదుపాయాలు అందవని అవగాహన కలిగించారు. చేసిన తప్పిదాలు పునరావృతం కాకుండా, ఈ సారి పకకడ్బందీగా చిన్నారులకు ఆధార్ గుర్తింపు కార్డులు మంజూరు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో దాసరి మురళి, బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ నవ కుమార్, అంగన్వాడీ టీచర్స్, ఆధార్ సెంటర్ చక్రవర్తి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప



**ఆగళి స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**

బొమ్మసానపల్లి గేట్ వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు పి బ్యాడిగేరా పంచాయతీ వడగుంటనహళ్లి గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భోజగౌడ కూతురి వివాహ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మడకశిర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప. ఈ సందర్భంగా మా ఆహ్వానాన్ని మన్నించి వివాహ కార్యక్రమానికి హాజరైన ఈరలక్కప్ప కు భోజగౌడ కుటుంబం సభ్యులు శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్ బి నరసే గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి, ఆగళి మండల అధ్యక్షులు స్టూడియో శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అనాధ మృత దేహానికి ఘన నివాళులు అర్పించిన ఎస్సై మల్లికార్జున్

## వరదయ్యపాలెం మండలం ఎస్సై మల్లికార్జున్ సేవలకి అభినందనలు





**వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15**

అనాధ మృత దేహానికి ఘన నివాళులు అర్పించిన పోలీసు సిబ్బంది ఎస్సై మల్లికార్జున్ ఆదేశాల మేరకు వరదయ్యపాలెం మండలంలోని స్థానిక బస్టాండు సమీపంలో గురువారం ఓ గుర్తుతెలియని వ్యక్తి మద్యం మత్తులో రోడ్డు దాటుతూ ప్రమాదవశాత్తు అటుగా వెళుతున్న లారీనీ ఢీకొనడంతో అతను తీవ్రగాయాల పాలైనాడు ఆసుపత్రికి తరలించి మెరుగైన సేవలు అందించినప్పటికీ వ్యక్తి మృతి చెందాడు. మృతుని ఆచూకీ లభ్యం కవడంతో ఎస్సై మల్లికార్జున్ అనాధగా గుర్తించారు అంత్యక్రియలు సైతం తన సిబ్బంది రైటర్ సాయిబాబా మరియు హరి ప్రసాద్ పాల్గొని మానవత్వాన్ని చాటుకున్నారు. వరదయ్యపాలెం మండల ప్రజలు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛత మన ఆరోగ్యానికి భద్రత ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:**

స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కనిగిరి పట్టణంలో సోర్స్ రిసోర్స్ అనే థీమ్ పై స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి,మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. ముందుగా జూనియర్ కళాశాల ఆవరణంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎన్ డి ఎ ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తెలిపారు. స్వచ్ఛత మన ఆరోగ్యానికి భద్రతని ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల భాగ్యస్వామ్యంతో విజయవతంగా నిర్వహించేందుకు అధికారులు తగిన శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు తడి చెత్త కు గ్రీన్ డస్ట్ బిన్, పొడి చెత్తకు బ్లు డస్ట్ బిన్, హానికరమైన చెత్త కు రెడ్ డస్ట్ బిన్ వినియోగించుకోవాలని అవగాహన కలిగించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు అవగాహన కలిగించారు. అనంతరం విద్యార్థులతో కలసి స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.వార్డులలో శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శులు గృహంలో, పాఠశాలలో దుకాణాలలో, కార్యాలయాలలో ఏర్పడే చెత్తను మూడు రకాలుగా వేరు చేసేలా అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఎం పి పి దంతులూరి ప్రకాశం, ఇంచార్జి కమిషనర్ ఎ ఈ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమణా రెడ్డి, పి సి పల్లి ఎం ఈ ఓ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్, మున్సిపాలిటీ అధికారులు, మెప్మా అధికారి రఘు, సిబ్బంది, మాజీ ఎం పి పి ఎన్.వెంకటేశ్వర్లు, టి డి పి కనిగిరి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసలరెడ్డి, హెచ్ ఎం పాడు టి డి పి అధ్యక్షులు తిరుపతరెడ్డి, టి డి పి నాయకులు ఫిరోజ్, ఫయాజ్, వెంకటేశ్వర్లు, శేషయ్య, ఐ వి నారాయణ, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, టి డి పి మహిళా నాయకులు పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా స్ఫూర్తి ప్రశంసనీయం





## ఎన్టీఆర్ ఆశయాలకు ప్రతిరూపం ట్రస్ట్

## ట్రస్టు ద్వారా లక్షల మందికి ప్రాణదానం విద్యాదానం

## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**పర్చూరు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 15:**

సమాజసేవ, శ్రేయస్సు కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా స్ఫూర్తి ప్రశంసనీయమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 28 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బందికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ఆశయాలకు ప్రతిరూపం ట్రస్ట్ అని కొనియాడారు.ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వుని, ఎన్టీఆర్ స్ఫూర్తి, చంద్రబాబు ఆలోచన, భువనేశ్వరి ఆచరణే ట్రస్ట్ అన్నారు. 1997లో ఒక్క అడుగుతో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రయాణం ప్రారంభమై, 28 ఏళ్ల ప్రస్థానంలో తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు నిరంతరం అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను నెరవేర్చేందుకు ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి, యువనేత లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, బసవతారకం హాస్పిటల్ చైర్మన్ , ఎమ్మెల్యే బాలకృష్ణ అనునిత్యం ప్రజాసేవలో కొనసాగుతున్నారన్నారు. ఆపన్నులకు చేయూతనిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ఆ నిర్వచనీయమన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలుగు ప్రజలకు విద్య, వైద్యం, స్వయం ఉపాధి, సురక్షిత త్రాగునీరు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగు ప్రజల మనస్సులను ఎన్టీఆర్ ట్రస్ట్ గెలుచుకుందన్నారు.అనేకమందికి ప్రాణదానం విద్యాదానం చేసిన ఘనత ఎన్టీఆర్ ట్రస్ట్ దేనన్నారు.ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రజల్ని అందరి కంటే ముందుగా భరోసా ఇచ్చేది, సాయం అందించేది ఎన్టీఆర్ ట్రస్ట్ అని గుర్తు చేశారు. స్త్రీ శక్తితో మహిళలు సొంత కాళ్లపై నిలబడే శక్తిని ఇచ్చింది ఎన్టీఆర్ ట్రస్ట్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో వెలుగులో నింపాయన్నారు.

# అరగొండ మేజర్ పంచాయతీ లో స్వచాంద్ర స్వచ్ఛ దివాస్ నిర్వహించిన ఈ ఓ పి అర్ డి రాఘవేంద్ర రాజు

**స్వర్ణసాగరం తవణంపల్లె ఫిబ్రవరి-15**



స్వచ్ఛాంధ్ర ,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు నియోజకవర్గం లోని తవణంపల్లి మండలం అరగొండ మేజర్ గ్రామపంచాయతీ నందు 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర' లక్ష్యాలు

ఇంటింటి నుంచి 100% చెత్త సేకరణ

చెత్తను 100% తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేయడం

ఘన వ్యర్థాలను 100% శాస్త్రీయంగా ప్రాసెస్ చేయడం

తిరిగి ఉపయోగించగల వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం

చెత్త కుప్పలు లేని సమాజం

100% వాడుక నీటి నిర్వహణ

100% ఓడిఎఫ్ ప్లస్ ఆదర్శ గ్రామాలు వాటిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి రాఘవేంద్ర రాజు, అరగొండ గ్రామపంచాయతీ సర్పంచ్ టి మల్లు దొరై, పంచాయతీ కార్యదర్శి మురుగేషన్, వార్డ్ మెంబర్లు, సచివాలయం సిబ్బంది,గ్రీన్ అంబాసిడర్,పారిశుద్ధ్య కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు...

# స్టాలిన్ కు శివరాత్రి ఆహ్వానం



**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**

ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీకాళహస్తిలో అంగరంగ వైభవంగా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాల్సిందిగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే బొజ్జ శనివారం చెన్నై లో తమిళనాడు సీఎం స్టాలిన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను, ముక్కంటి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులు



**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కాసాగార్డెన్ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ పి.మాధవీలత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత ఉన్న విద్యార్థులు ఫిబ్రవరి 7వ తేదీ నుంచి మార్చి 6వ తేదీ లోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన అనంతరం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారనీ, ఉత్తీర్ణతా శాతాన్ని బట్టి గురుకులాల కేటాయింపులు జరుగుతాయని తెలిపారు.

# డిజిటల్ గుర్తింపు కార్డులు తప్పనిసరి




**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**

రైతుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో లబ్ధి చేకూరాలంటే డిజిటల్ గుర్తింపు కార్డు పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు సూచించారు. శనివారం శ్రీకాళహస్తి మండలంలోని రాచగున్నెరి పంచాయతీలో రైతు విశిష్ట డిజిటల్ గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతు విశిష్ట డిజిటల్ గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతు విశిష్ట డిజిటల్ గుర్తింపు కార్డు నమోదుకు కావాల్సింది రైతు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ లింక్ అయిన ఫోన్ నెంబరని తెలిపారు. రైతులందరూ రైతు సేవా కేంద్రం నందు డిజిటల్ గుర్తింపు కార్డు కొరకు నమోదు చేసుకోవాలన్నారు. ఈ రైతు విశిష్ట గుర్తింపు కార్డు ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలు, సబ్సిడీ, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ఇతర వ్యవసాయ సంబంధిత పథకాలు పొందటానికి వీలవుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి, శ్రీకాళహస్తి వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, ఏవో సూర్యప్రకాష్ రెడ్డి, వీఏఏ పావని తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా బాల్య వివాహాలకు అడ్డుకట్ట



**స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి**

సమిష్టిగా పని చేసి అతి పెద్ద జాడ్యంగా మారుతున్న బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేద్దామని ప్రగతి సంస్థ జిల్లా ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రాజా రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సరస్వతీ భాయి మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలోఅంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయిపై శిక్షణ ఇచ్చారు. యాక్సిస్టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్ పై అవగాహన కల్పించారు. రాబోయే శివరాత్రికి శ్రీకాళహస్తిలో దేవుడి పెళ్లిని పురస్కరించుకుని చాలామంది బాల్య వివాహాలు చేసుకునే అవకాశం ఉందనీ, సమిష్టిగా వాటిని అడ్డుకునేందుకు అన్ని శాఖల సమన్వయంతో పని చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల, కమ్యూనిటీ సోషల్ వర్కర్ మధు కుమార్, మల్లికార్జున, లతా పాల్గొన్నారు.

# కారణ జన్ముడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి ఫిబ్రవరి 15 : భారత దేశ గడ్డపై ఎంతోమంది కారణ జన్ములు జన్మించారు. అలాంటి వారిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒకరు. సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవంగా నిలిచారు. ఆయన లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చారు. 10 కోట్ల లంబాడా ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా నేడు మాట్లాడుతున్నారంటే దానికి ప్రధాన కారకులు సేవాలాల్ మహారాజ్. స్థిర నివాసం లేకున్నా తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజారాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు. సాతీ భవానీ (సప్త మాతృకల) పూజా విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యింది. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచిమార్గంలో నడిపించడానికి సేవాలాల్ మహారాజ్ అవతరించారు. ఆయన బోధనల ద్వారా బంజారా జాతి నడుచుకుంది. సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో భీమా నాయక్, ధర్మిణి భాయి దంపతులకు జన్మించారు. చిన్నతనం నుంచే ఆయనలో సేవాగుణం ఉండేది. ఆవులు కాయడానికి వెళ్ళేటప్పుడు తల్లి కట్టిచ్చిన సద్దిని తాను తినకుండా ఆకలితో ఉన్నవాళ్లకు పెట్టేసేవాడు. తాను బంకమట్టితో రొట్టెలు



చేసుకొని తినేవాడు. ఈ వింత ప్రవర్తన తల్లిదండ్రులకు, తండాలోని జనాలకు ఆశ్చర్యం కలిగించేది. జాతరల సమయంలో జంతుబలిని ఒప్పుకునేవాడు కాదు. ఒకవేళ అమ్మవారికి బలి ఇష్టమైతే నేనే బలై పోతానని సేవాలాల్ అమ్మవారి కాళ్ల దగ్గర తన తలను ఉంచుతాడు. నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇవ్వమని ప్రార్థిస్తాడు. అమ్మవారు కరుణిస్తుంది. నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు. అతని నాయకత్వంలో ప్రయాణించండని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి జగదాంబ మాతనే తన గురువుగా స్వీకరించాడు. సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశా రు. వీరిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్య మైన వి. అహింస మహా పాపమని, మద్యం , ధూమపానం శాపమని హితవు పలి కాదు. ఒకప్పుడు హైదరాబాదులో మశూచి వ్యాధి ప్రబలింది. అయితే సంత్ సేవాలాల్ మహారాజ్ ఉన్న బంజారా హిల్స్ ప్రాంతానికి మాత్రం ఆ వ్యాధి సోకలేదు. ఆయన మహిమను గుర్తించిన రాజు సేవాలాల్ ఆశీస్సులతో ఆ వ్యాధిని నిర్మూలించాడని చరిత్ర తెలుపుతోంది.

**ఆచరణ శీలి–ఆదర్శం :** సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్. మనిషి మనీషిగా ఎలా ఎదగాలో నేర్పినవాడు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలి. మహారాష్ట్రలోని పౌరాగఢ్ లో తుది శ్వాస విడిచారు. ఆయన జయంతి, వర్ధంతులను ఏటా అక్కడ ఘనంగా నిర్వహిస్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది.

**గిరిజనుల గొప్పతనం :** లంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారు. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర చెబుతోంది. –కాదేపురం గంగన్న, రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం.

# చెత్తను తొలగించి పరిశుభ్రతను పాటిద్దాం

## ఎమ్మెల్యే ఆదిమూలం

( నాగలాపురం) ఫిబ్రవరి 15 : చెత్తను తొలగించి పారిశుభ్రతను పాటించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సందర్భంగా శనివారం నాగలాపురం ఎంపీడీవో కార్యాలయం నుండి ఎమ్మెల్యే అధికారులు డ్వాక్రా మహిళ సభ్యులు అంగన్వాడి సిబ్బందుల తో కలిసి ర్యాలీ స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం మానవహారం చేపట్టి ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా అన్ని ప్రభుత్వ కార్యాలయ తో పాటు ప్రతి ఒక్క చోట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది దీని ద్వారా ఎక్కడ కూడా



చెత్త చెదారం లేకుండా ప్రజలు జీవించవచ్చు ఈ చెత్త చదరాలు వల్ల మనకు ఆరోగ్యం పాడుకాకుండా సంతోషంగా జీవించవచ్చు అన్నారు చెత్తకుప్పలను కూడా మన నివసించే ప్రాంతం మన ఉండి పరిసరాల దగ్గర వేయకుండా చెత్త బుట్టతో వేసి డ్రంపింగ్ యాడ్లో చెత్తను వేయాలన్నారు అనంతరం స్థానిక అధికారులు మండల ప్రజా ప్రతినిధులతో కలిసి మానవహారం చేపట్టి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై ప్రతిజ్ఞ చేశారు అనంతరం బస్టాండ్ ఆవరణంలో చెట్లను నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగలాపురం మండల టిడిపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ఎంపిటిసి సభ్యులు ప్రేమ సెల్వ మాజీ ఎంపీపీ మురళి కుమార్ సుబ్రహ్మణ్యం రాజు సుగ్రీవ రెడ్డి పార్థిబన్ అన్బు ఎండి కుమార్ సురుటుపల్లి మురళి మరియు ఎంపీడీవో ఉపాధి హామీ ఏపీవో వెలుగు ఎపిఎం మరి మండల అధికారులు పాల్గొన్నారు

# బాధిత మహిళపై...... "ఖాకీ కర్కశత్వం"

తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి ఫిబ్రవరి 15 : తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ ఎలా ఉందో బట్ట బయలైంది. లక్ష్మి నరసింహ స్వామి సాక్షిగా తన పర్సు పోయిందని ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన ఓ మహిళను ఒక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తన లాఠీ కి పని చెప్పి తన ప్రతాపాన్ని చూపారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలో జరిగింది. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం దూపల్లి గ్రామానికి చెందిన బోయ భాగ్య అనే మహిళ తన కుమారుడితో కలిసి ఎడపల్లి మండలంలోని జానకంపేట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవాలకు వెళ్ళింది. ఉత్సవాలలో తన పర్సు పోయిందని, అక్కడే ప్రజాసౌకర్యార్థం ఏర్పాటు చేసిన పోలీసు ఔట్ పోస్టు వద్దకు వెళ్ళింది. అక్కడ డ్యూటీలో ఉన్న బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబుకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు తీసుకొని చర్యలు తీసుకోవాల్సిన సీ ఐ పిర్యాదు చేసిన మహిళనే దూషిస్తూ, అనవసరంగా రాద్ధాంతం చేస్తావా అంటూ లాఠీతో మహిళను విచక్షణా రహితంగా చిత్తబాదారు.



దీంతో వాతలు వచ్చేలాగా దారుణంగా కొట్టాడని సీఐ విజయ్ బాబు మీద ఎడపల్లి పోలీస్ స్టేషన్ లో సదరు మహిళ ఫిర్యాదు చేసింది. మహిళపై దాడి చేసిన సిఐ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలంటూ జిల్లా పోలీస్ కమిషనర్ సింధు శర్మకు



మహిళా సంఘాల వారు డిమాండ్ చేశారు.

**సీఐపై చర్యలకు డిమాండ్ ...** తనకు న్యాయం చేయమని ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన మహిళను చితకబాదిన సీఐపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. బాధిత మహిళకు వెంటనే న్యాయం చేయాలని పేర్కొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత,



గూడూరు, ప్రతినిధి, ఫిబ్రవరి 15, : తిరుపతి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి శ్రావణి రెడ్డి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం ఉంటారని అందరూ బాధ్యతగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తిరుపతి జిల్లా టిడిపి తిరుపతి జిల్లా టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా చెన్నూరు సచివాలయ పరిధిలో సచివాలయ సిబ్బందితో కలిసి పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులు, సిబ్బంది చేత తమ పరిసరాలను తాము శుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఇంకా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన వెంటనే రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన సాగిస్తున్నారన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లే క్రమంలో ప్రతి నెల మూడో శనివారం ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు సచివాలయ



సిబ్బంది పరిసరాల పరిశుభ్రంగా ఉండేవిధంగా కార్యక్రమాలు చేపడుతూ అవగాహన కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు చేపడుతున్నారాన్నారు. అనంతరం గ్రామంలో చీపురు తీసుకొని వీధులను శుభ్రం చేశారు. ఇంకా ఆమె మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య సిబ్బందికి ప్రజల సహకరించి పొడి చెత్త తడి చెత్త వేరుగా వేయాలన్నారు. కంపోస్ట్ పేరు తయారు చేసే విధానంపై మహిళలకు మహిళలకు అవగాహన కల్పించారు. గూడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ సూచనతో గూడూరు మండలం చెన్నూరు లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చేనేత కమిటీ చైర్మన్ కటికాల.శ్రీనివాసులు, నీటి సంఘం అధ్యక్షులు ఏరామాపు. హేమకుమార్ రెడ్డి,అల్లం. కృష్ణయ్య, మేఖల. భాస్కర్, ్యామల,అంకమ్మ,మాధవి,శ్రీనివాసులు,మౌనిక,రాజేంద్ర,వెంకటే





ష్,శానిటరీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేనలోకి కొట్టిడి మధు



స్వర్ణ సాగరం–శ్రీకాళహస్తి

వైసీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు కొట్టిడి మదు శనివారం జనసేన పార్టీలో చేరారు.. ఆయనకు ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కోటా వినుత కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు సాధనకోసం కృషి చేయాలని కోరారు. కష్ట పడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. తోట గణేష్, కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, రాజ్య లక్ష్మి, లక్ష్మి, కవిత, సురేష్, వెంకట రమణ, దుమ్ము రాయల్, దినేష్ తదితరుల పాల్గొన్నారు.

# స్వచ్ఛత మన ఆరోగ్యానికి భద్రత



## గుడిబండ ఎంపీడీవో గంగాధర్

గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 15

గుడిబండలో స్వచ్ఛ స్వర్ణాంధ్ర కార్యక్రమం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ స్వర్ణాంధ్రగా చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగ్యసములు కావాలని ఎంపీడీవో గంగాధర్ పిలుపునిచ్చారు. శనివారం గుడిబండ మండలంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మరియు పారిశుద్ధ్య కార్మికులతో బస్టాండ్ కూడలిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ స్వచ్ఛత మన ఆరోగ్యానికి భద్రత అని అందుకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతినెల మూడో శనివారం నిర్వహించే కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు.

# పాఠశాల ప్లస్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం


నాగలాపురం –స్వర్ణ సాగరం , ఫిబ్రవరి 15:



ఫిబ్రవరి నెల మూడో శనివారం ప్రభుత్వ పిలుపుమేరకు స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్,స్వచ్ఛ తిరుపతి,స్వచ్ఛ నాగలాపురం కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం యొక్క ఆవశ్యకత గురించి పరిశుభ్రత పర్యావరణంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించారు.అనంతరం ప్ల కార్డ్స్ ని చేత పట్టుకుని విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, పాఠశాల పరిసరాలన్నింటిని,తరగతి గదులన్నింటిని పరిశుభ్రంగా ఉంచుకున్నారు. మరుగుదొడ్ల నిర్వహణ గురించి ప్రధానోపాధ్యాయులు కస్తూరయ్య, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణవేణి,బాలికలు,బాలురును ఉద్దేశించి పరిశుభ్రత దానిపట్ల మనం పెంపొందించుకోవాల్సిన అవగాహన గురించి విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి మొక్కలను కాపాడుకోవడం మన ఇంటి పరిసరాల్లో కూడా పచ్చదనాన్ని పెంపొందించుకోవడం మొదలైనటువంటి అంశాలను విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సునీల్, పచ్చదనం గ్రీన్ కార్ప్ ఉపాధ్యాయులు దీన, ఉపాధ్యాయలు,సిఆర్పి శివయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర గ్లోబల్ ట్రీ బ్యాంకు ద్వారా మొక్కలు పంపిణీ

స్వర్ణ సాగరం నాగలాపురం ఫిబ్రవరి 14:



తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్లోబల్ ట్రీ బ్యాంక్ అధ్యక్షుడు జాన్సన్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఎంపిడిఓ మరియు తెలుగుదేశం మండల అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్ చేతుల మీద 300 చెట్లు 19 పంచాయితీ కార్యదర్శులకు పంచడం జరిగింది, అదేవిధంగా నాగలాపురం ఎంపీ యూపీ పాఠశాల వద్ద ఎంపీటీసీ కాండేట్ నాగరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటడం అయింది, గ్లోబల్ ట్రీ బ్యాంకు ద్వారా ఇప్పటివరకు 207000 మొక్కలు నాటారు,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువోపిఆర్డి వెంకటరత్నమ్మ,ఏపీవో సుధాకర్,జిల్లా కార్యదర్శి సుబ్రమణ్యం రాజు,మండల ప్రధాన కార్యదర్శి పార్తిబన్,మండల క్లస్టర్ ఇంచార్జ్ ఎండి కుమార్,ఎంపిటిసి కాండేట్ నాగరాజ్,ఐటీడీపీ మండల అధ్యక్షుడు వెంకటేష్,నెల్సన్ మండేలా,రాజు వేలు, రుద్రయ్య,రాజారాం,మనోజ్ కుమార్,బాబా పలని,రమేష్,గోపి, పురుషోత్తం,బాబు,కుప్పయ్య,మదన్,నాయకులు పాల్గొన్నారు

# సామాజిక మాధ్యమాల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

నాగలాపురం – స్వర్ణ సాగరం , ఫిబ్రవరి 15:



నాగలాపురం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థుల ప్రార్థనా సమావేశానికి నాగలాపురం సబ్ ఇన్స్పెక్టర్ సునీల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ సునీల్ మాట్లాడుతూ విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం చేత ప్రవర్తనలో వస్తున్న మార్పులను గురించి, 18 సంవత్సరాల లోపు విద్యార్థులు ఏ విధమైన క్రమశిక్షణ కలిగి ఉండాలి. సామాజిక మాధ్యమాల ప్రభావానికి లోను కాకుండా కష్టపడి ఎలా చదువుకోవాలి, పదవ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రధానంగా బాలికలు చదువు పట్ల వారికి ఉండవలసినటువంటి దృక్పథం, అసాంఘిక కార్యకలాపాలు,చెడు ప్రవర్తన కలిగినటువంటి వారి పట్ల జాగ్రత్త, ఉన్నతమైనటువంటి భవిష్యత్తుకు విద్య సోపానం,తదితర అంశాలను గురించి చాలా చక్కగా విద్యార్థుల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కస్తూరయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'డార్క్ నైట్'

"ప్రస్తుతం థ్రిల్లర్ నేపథ్యంలో వస్తున్న చిత్రాలను ప్రేక్షకులు బాగా ఆదరిస్తున్నారు. ముఖ్యంగా యువత బాగా చూస్తున్నారు. ఆ నేపథ్యంలో రూపొందిన 'డార్క్ నైట్' చిత్రం టీజర్ బాగుంది" అని డైరెక్టర్ వీవీ వినాయక్ పేర్కొన్నారు. హీరోయిన్ పూర్ణ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'డార్క్ నైట్'. జీఆర్ ఆదిత్య దర్శకత్వం వహించిన ఈ మూవీలో విధార్థ్, త్రిగుణ్ (అదిత్ అరుణ్), సుభాశ్రీ రాయగురు, రమా ఇతర పాత్రలు పోషించారు. పటోళ్ల వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించారు. ఈ సినిమా టీజర్‌ని వీవీ వినాయక్ విడుదల చేసి, మాట్లాడుతూ%-%"మా ప్రాంతం నుంచి వచ్చిన సురేష్ రెడ్డిగారు 'డార్క్ నైట్' చిత్రంతో నిర్మాతగా పరిచయమవడం సంతోషంగా ఉంది. ఈ సినిమా విజయంతో ఆయన మరిన్ని చిత్రాలు తీసి, తెలుగు పరిశ్రమలో ప్రముఖ వ్యక్తిగా నిలబడాలని ఆశిస్తున్నాను" అన్నారు. "ఎమోషనల్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'డార్క్ నైట్'. జీఆర్ ఆదిత్య ఆద్యంతం ఊహించని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేలా ఈ సినిమాని మలిచాడు. మార్చిలో సినిమా విడుదలకు సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు సురేష్ రెడ్డి కొవ్వూరి. ఈ చిత్రానికి సంగీతం: మిస్కిన్, కెమేరా: కార్తీక్ ముత్తుకుమార్.



## అందం వెన్నెల ఈ కోమలి..

రుక్సార్ ధిల్లాన్ ప్రధానంగా తెలుగు, హిందీ, కన్నడ చిత్రాలలో కథానాయకిగా నటిస్తుంది. అందం, అభినయంతో ప్రేక్షకులను ఫిదా చేస్తుంది. తెలుగు ఎక్కువ సినిమాల్లో కనిపించింది. వీటిలో కొన్ని విజయాన్ని అందుకున్నాయి. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన ఫొటోలతో కుర్రాళ్లను ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. 12 అక్టోబర్ 1993న లండన్‌లో పంజాబీ సంతతికి చెందిన కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ రుక్సార్ ధిల్లాన్. యూకేలో పుట్టినప్పటికీ గోవాలో పెరిగింది. ఈ ముద్దుగుమ్మ కుటుంబం ఇప్పుడు కర్ణాటకలోని బెంగళూరులో స్థిరపడింది.ఇండియాలోనే ఓ ప్రముఖ కళాశాల నుంచి ఫ్యాషన్ డిజైన్‌లో డిగ్రీ పట్ట పొందింది అందాల తార రుక్సార్ ధిల్లాన్. 2016లో రన్ ఆంటోనీతో సినీరంగ ప్రవేశం చేసింది. 2017లో ఆకతాయి అనే సినిమాతో తెలుగు చలనచిత్రం అరంగేట్రం చేసింది. ఆ తర్వాత నేచురల్ స్టార్ నాని కృష్ణార్జున యుద్ధంలో హీరోయిన్?గా తన నటనతో పాటు తన అందంతోనూ ఆకట్టుకుంది ఈ బ్యూటీ. ఆ తర్వాత అల్లు శిరీష్ హీరోగా నటించిన ఏబీసీడీ అనే సినిమాలో చేసింది.

ఎమోషనల్ థ్రిల్లర్‌గా 'డార్క్ నైట్'

## సొంతూరును మర్చిపోతావా.. రష్మికపై కన్నడ ఫ్యాన్స్ ఫైర్!

"ప్రస్తుతం థ్రిల్లర్ ... ముఖ్యంగా



నేషనల్ క్రష్ రష్మికపై కర్ణాటక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుట్టిన ఊరిని మర్చిపోయావంటూ ఆమెపై మండిపడుతున్నారు. దీనికి కారణం 'ఛావా' ప్రమోషన్స్ ఈవెంట్‌లో రష్మిక చేసేన వ్యాఖ్యలే. విక్కీ కౌశల్, రష్మిక జంటగా నటించిన హిందీ చిత్రం 'ఛావా'. ఈ మూవీ ఈ నెల 14న విడుదలై హిట్ టాక్‌తో దూసుకెళ్తుంది. రిలీజ్‌కి ముందు ముంబైలో జరిగిన ఓ ఈవెంట్‌లో రష్మిక పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాను హైదరాబాద్ నుంచి వచ్చానని చెప్పింది. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో చర్చకు దారీ తీశాయి. పుట్టిన ప్రాంతం(కర్ణాటక) పేరు చెప్పడానికి రష్మికకు వచ్చిన సమస్య ఏంటంటూ కన్నడ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్ణాటకలోని కొడగు జిలా విరాజ్ పేట రష్మిక జన్మస్థలం. కిరిక్ పార్టీ అనే కన్నడ సినిమాతో ఆమె చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. 'ఛలో'తో తెలుగులోకి అడుగుపెట్టింది. గీత గోవిందం సినిమాలో సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత టాలీవుడ్‌లో వరస సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్ లిస్ట్‌లోకి చేరిపోయింది. పుష్ప చిత్రంతో నేషనల్ క్రష్‌గా మారింది. అయితే ఛావా ప్రమోషనల్ ఈవెంట్‌లో తన సొంతూరు హైదరాబాద్ అన్నట్లుగా మాట్లాడడంతో కన్నడ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తిని తెలియజేస్తూ రష్మికను ట్రోల్ చేస్తున్నారు. వరుస హిట్లు వచ్చే సరికి సొంతూరును మర్చిపోవడం సరైన పద్ధతి కాదంటూ ట్వీట్స్ చేస్తున్నారు. కాగా, గతంలోనూ రష్మికపై ఇలాంటి ట్రోలింగే జరిగింది. పుష్ప రిలీజ్ సమయంలో తన తొలి సినిమా కిరిక్ పార్టీ నిర్మాణ సంస్థ పేరును చెప్పకుండా...'పేపర్లో వచ్చిన తన ఫొటో చూసి ఓ నిర్మాణసంస్థ తనకు హీరోయిన్‌గా అవకాశం ఇచ్చింది' అని రష్మిక చెప్పడంతో నెటిజన్స్ ఫుల్ ఫైర్ అయ్యారు. అవకాశం ఇచ్చిన నిర్మాణ సంస్థ పేరు చెప్పడానికి కూడా ఇష్టపడడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్మిక నటించిన సినిమాలను బ్యాన్ చేయాలంటూ అప్పట్లో ట్వీట్స్ చేశారు. మళ్లీ చాలా రోజుల తర్వాత రష్మిక ట్రోలింగ్‌కి గురైంది. దీనికి ఈ నేషనల్ క్రష్ ఎలా స్పందిస్తుందో చూడాలి.



## కొల్లగొట్టినాదిరో.. వచ్చేది ఎప్పుడంటే...

పవన్ కల్యాణ్ హీరోగా రాబోతున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' ప్రస్తుతం చిత్రీకరణ చివరి దశలో ఉంది. 50 శాతం చిత్రీకరణ క్రిష్ చేయగా, ప్రస్తుతం మిగతా భాగాన్ని జ్యోతి కృష్ణ పూర్తి చేస్తున్నారు. ఏఎం రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. నిధిఅగర్వాల్ కథానాయిక. బాబీ దేవోల్ విలన్‌గా కనిపించనున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే మొదటి పాట విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రెండో పాటను విడుదల చేయడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. "కొల్లగొట్టినాదిరో.." అంటూ సాగే లవ్ సాంగ్‌ను ఈ నెల 24న విడుదల చేయనున్నట్లు ప్రేమికుల రోజు సందర్భంగా చిత్ర బృందం ప్రకటించింది. ఈ మేరకు విడుదల చేసిన పోస్టర్‌లో పవన్ - నిధీ రొమాంటిక్ లుక్‌లో చూడముచ్చటగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో పవన్ యోధుడిగా కనిపించనున్నారు. పంచమి అనే యువరాణిగా నిధి కనువిందు చేయనుంది. ఈ సినిమా రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మార్చి 28న విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## పుష్ప ఓ కథ కాదు.. విజయానికి కారణం ఇదే: నాగార్జున

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప, పుష్ప 2 చిత్రాలు సృష్టించిన రికార్డుల గురించి అందరికి తెలిసిందే. పుష్ప మూవీ రిలీజ్ అయినప్పుడు టాలీవుడ్‌లో నెగెటివ్ టాకే వినిపించింది. కానీ బాలీవుడ్‌లో మాత్రం తొలి రోజు నుంచే హిట్ టాక్‌తో దూసుకెళ్లింది. ఆ తర్వాత పుష్ప 2 కూడా మన దగ్గర కంటే బాలీవుడ్‌లోనే ఎక్కువ వసూళ్లను రాబట్టించింది. ప్రపంచ వ్యాప్తంగా పుష్ప 2 చిత్రాన్ని ఆదరించారు. విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోయేలా 1800 కోట్లకు పైగా కలెక్షన్స్‌ని రాబట్టింది. పుష్ప సీక్వెల్ ఈ స్థాయిలో విజయం సాధించడం వెనక గల కారణాలను సీనియర్ హీరో నాగార్జున వెల్లడించాడు. పుష్ప చిత్రం ఇంత సూపర్ హిట్‌గా నిలవడానికి కారణం కథ కాదని.. పుష్పరాజ్ పాత్రకు దక్కిన ఆదరణనే అని ఆయన అభిప్రాయపడ్డారు. 'పుష్ప రిలీజ్ తర్వాత పుష్పరాజ్ పాత్ర ఒక సూపర్ హీరో పాత్రగా మారాడు. సోషల్ మీడియాలో ఆ పాత్రకు విపరీతమైన క్రేజీ ఏర్పడింది. మీమ్స్, స్పూఫ్‌లోనూ పుష్పరాజ్ ఒక ట్రెండ్ సెట్టర్‌గా మారాడు. అందుకే పుష్ప 2 చిత్రం భారీ విజయం సాధించింది.

